
# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

**పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం**

నేలకొరిగిన అరటి పంటలను పరిశీలించిన మంత్రి సవితమ్మ

లోపలి పేజీలో


విజయవాడ | సంపుటి:13 | సంచిక:284 | మంగళవారం | మార్చి 25, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana


# భార్గవ్...భార్గవ్...భార్గవ్..

## బిల్డింగ్ బ్రోకర్ లు చెప్పిందే వేదమా..గంధం ప్రసాద్ బ్రోకర్ల దందా ఇంకా కొనసాగుతుంటే...

-పచ్చ నోట్ల కోసం ప్రాకులాడితే పవర్ కట్ చేస్తే...
-పచ్చ ఇంక్ డబ్బాతో పవర్ కట్టబెట్టి...
-పైసల కోసం టిపిఓ గా సిటీ ప్లానరే సహకరిస్తే...
-బ్రోకర్ లతో బోలెడు అక్రమ కట్టడాలు కట్టిస్తే...
-పదవి విరమణ చేసినా పైసా కూడా గ్రాంట్ ఇవ్వక పోయినా ...
-పరువు తక్కువ పనుల కోసం వాటాలు పంచుకుని...
-కార్పొరేషన్ కు గండికొట్టిన గంధం ప్రసాద్...
-అదే బ్రోకర్లతో బిల్డింగ్ ప్లాన్లు ఇప్పిస్తుంటే...
-మేస్త్రీలు కూడా మ్యానేజ్ చేస్తుంటే...
-మాకెందుకులే అని మౌనంగా ఉంటుంటే...
-మామూళ్ల కోసం ముష్టి పనులు చేస్తూ...
-మున్సిపల్ కంపులో మునిగి తేలుతూ...
-మన వాటా మనకొస్తుంది లే అనుకుంటుంటే...
-వీరు మనుష్యులేనా అన్న అనుమానాలు వస్తుంటే...
-కమిషన్ కూడా కాసుల వలలో చిక్కాడ..?
-ఈ సిటీ ప్లానర్ చిత్రాలు చూడటమేనా...

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

భార్గవ్..భార్గవ్..ఈ పేరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని అక్రమ నిర్మాణాల గోడల్లో నిక్షిప్తమై ఉన్న పేరు.అలాగే ఆ నియోజకవర్గ స్థాయిలో వైసీపీ కార్పొరేటర్ లకు మంచి సన్నిహితుడు.ఇంకా చెప్పాలంటే ఈ రాష్ట్రంలో కేవలం అవినీతి,అక్రమ, నీతి లేని,స్వార్ధ పూరిత ప్రయోజనాలు,పచ్చనోటుకోసం ఎంతటి పాడు చేయడానికి కూడా వెనుకాడని పదవి విరమణ చెందిన టిపిఓ గంధం ప్రసాద్ అత్యంత ప్రియ శిష్యుడిగా అక్కడి వైసీపీ కార్పోరేటర్ లకు పచ్చనోట్లను మోసే వాడిగా పేరుమోసిన బీల్డింగ్ బ్రోకర్. ఇంతటి ఘన చరిత్ర ఉన్న ఈ బీల్డింగ్ బ్రోకర్ తమ గురువు గారు గంధం ప్రసాద్ తో కలిసి గత ప్రభుత్వ హయాంలో అక్రమ నిర్మాణాలకు అనుమతుల పేరుతో దోచుకున్నది అక్షరాల కోట్ల రూపాయలన్నది అనోట ఈ నోట ఇప్పటికీ వినిపిస్తూనే ఉంది.వీరి అవినీతి కొట్ల మాట అటు ఉంచితే ఈ తప్పుడు ముఠా తప్పుడు ప్లానింగ్ తో నిర్మించి నిర్మానాలు 43 డివిజన్ లో డజన్ల కొద్దీ ఉన్నాయి.ఒక్కొక్క ప్లాన్ కు కనీసం ఐదు లక్షల నుంచి అరవై లక్షల వరకు అప్పనంగా దోచుకుని కార్పొరేషన్ కు గండి కొడుతుంటే కమిషన్ కళ్ళు గప్పి సిటీ ప్లానర్ సైలెంట్ గా ఉంటూ ఈ అవినీతిలో వాటాలు తీసుకుంటూ తప్పుడు పనులకు అండగా ఉన్నాడని చెప్పడానికి సిగ్గుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అక్కడి బీల్డింగ్ గోడలే అంటున్నాయి.ఒక వైసీపీ కార్పొరేటర్ తో అంటకాగి తాడేపల్లి ప్యాలెస్ పేరు చెప్పి కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేసే స్థాయికి దిగజారి పోయారన్నది ఆ పార్టీ



కార్పొరేటర్ లే చెప్పుక రావడం సిగ్గుచేటు.మాజీమంత్రి వెల్లంపల్లి పెరు చెప్పి తాడేపల్లి గూడెం బెల్లం లా బిల్డింగ్ లకు అనుమతులు ఇచ్చి లక్షల రూపాయల ప్రజాధనాన్ని దండుకొని దర్జాగా ఉంటున్న తీరు చూస్తే కార్పొరేషన్ వ్యవస్థ ఎంతలా దిగజార్చి వేశారో అర్థమవుతుంది.

మిగతా 2లో


# విశాఖ శారదాపీఠానికి జీవీఎంసీ నోటీసులు

-ప్రభుత్వ భూమిలో శాశ్వత కట్టడాలు నిర్మించారన్న జీవీఎంసీ
-వారం రోజుల్లో తొలగించకపోతే తామే తొలగిస్తామంటూ నోటీసులు
-తొలగింపునకు అయ్యే ఖర్చును పీఠం నుంచి వసూలు చేస్తామన్న జోనల్ కమిషనర్




ప్రజాభూమిప్రతినిధి,విశాఖ

విశాఖలోని చినముషిడివాడలో ఉన్న శారదా పీఠానికి గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వ భూమిలో నిర్మించిన శాశ్వత కట్టడాలను తొలగించాలని జీవీఎంసీ స్పష్టం చేసింది. వారం రోజుల్లోపు తొలగించకపోతే, తామే తొలగిస్తామని జీవీఎంసీ జోనల్ కమిషనర్ పేర్కొన్నారు. అంతేగాకుండా, తొలగింపునకు అయ్యే ఖర్చును శారదాపీఠం నుంచే వసూలు చేస్తామని అన్నారు. శారదా పీఠంలో మొత్తం 9 శాశ్వత కట్టడాలు ఉన్నాయని, కొంత స్థలం కూడా ప్రభుత్వ భూమిలో ఉందని వివరించారు. కాగా, శారదా పీఠంలో 22 సెంట్ల ప్రభుత్వ భూమి ఉందని పెందుర్తి తహసీల్దార్ గుర్తించారు.



**కేసీఆర్ శాసనసభకు హాజరుకావడం లేదని గజ్వేల్ ప్రజలు పాదయాత్రతో వచ్చి ఫిర్యాదు చేశారు -రేవంత్ రెడ్డి**

2

# రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదు




వేసవి ప్రణాళికపై డిజాస్టర్ మేనేజ్మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష

-ఎండ వేడిమి సమాచారాన్ని మొబైల్ అలెర్ట్స్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలి
-ముందస్తు జాగ్రత్తలతో వడదెబ్బ మరణాలు నివారించాలి
-తీవ్ర వడగాలులు వీచే ప్రాంతాల్లో మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు
పశువుల కోసం గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం
-పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలి...తాగునీరు అందుబాటులో ఉంచాలి
-అడవుల్లో అగ్నిప్రమాదాలుపై అప్రమత్తంగా ఉండాలి..డ్రోన్లతో పర్యవేక్షించాలి

**-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య కనిపించకుండా చూడాలని....అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేసవి ప్రణాళికపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై డిజాస్టర్ మేనేజ్మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం నిర్దిష్టమైన ఆదేశాలు ఇచ్చారు. పసుగ్రాసం కొరత లేకుండా చర్యలుఎండల తీవ్రతపై ముందుగా వివిధ విభాగాల నుంచి సమాచారం తెప్పించి ప్రజలను అప్రమత్తం చేయాలని డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులకు సీఎం సూచించారు.

మిగతా 2లో



# ఎంపీల జీతం రూ.1 లక్ష నుంచి లక్షలకు పెంపు

న్యూఢిల్లీ: ఎంపీల జీతం రూ.1 లక్ష నుంచి లక్షలకు పెంపు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సభ్యుల వేతనాలు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది.తాజాగా ఎంపీల జీతాలు, అలవెన్సులు, పింఛన్లను సవరించేందుకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఈ పెంపు 2023 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం, లోక్ సభ, రాజ్యసభ సభ్యుల నెల జీతం రూ.1 లక్ష నుంచి రూ.1.24 లక్షలకు పెరిగింది. అలాగే, రోజు వారీ భత్యం రూ.2,000 నుంచి రూ.2,500కు పెంచారు.మాజీ ఎంపీల పింఛన్ కూడా పెరిగి, రూ.25,000 నుండి రూ.31,000కు చేరుకుంది.

మిగతా 2లో

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి





-ఆ రైతులకు వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించాలి
-వారికి ఇన్సూరెన్స్ సొమ్ము కూడా వచ్చేలా చూడాలి
-వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి,పులివెందుల:

వైయస్సార్ జిల్లా లింగాల మండలంలో భారీ ఈదు రు గాలులు, అకాల వర్షాలతో నష్టపోయన పంటలను మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిశీలించారు.తాతిరెడ్డిపల్లె, కోమన్నూతలలో పర్యటించిన వైయస్ జగన్ అక్కడ కూలిన అరటితోటలు పరిశీలించారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన పై అవగాహన సదస్సు

జి. కొండూరు,ప్రజాభూమి ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా

మైలవరం నియోజకవర్గం మైలవరం పిహెచ్ సిబ్బంది,తదితరుల ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవంలో భాగంగా మైలవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగానే సూపరుడెంట్ డాక్టర్ జయప్రకాష్ మాట్లాడుతూ, రెండు వారాల నుంచి దగ్గు,రెండు వారాల నుంచి జ్వరం, కళ్ళు ఎర్ర పడటం,కళ్ళల్లో రక్తపు చారలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది,రాత్రిపూట జ్వరం అమాంతంగా బరువు తగ్గిపోవడం మొదలైన లక్షణాలను టీబీ లక్షణాలుగా గుర్తించాలన్నారు.అలాంటి లక్షణా లు ఉన్న వారిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి నందు తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు.ఈ సందర్భంగా నే టీబీ సూపర్ వేజర్ యల్.వి తులసి రామ్ మాట్లాడుతూ,క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన లేక చాలామంది ఇబ్బందులు పడుతున్నారని,క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారు వెంటనే ఆసుపత్రులకు వచ్చి టెస్టులు చేయించుకుని మందులు వాడాలని సూచించారు.2025 నాటికి ప్రపంచంలోనే క్షయవ్యాధి పూర్తిస్థాయిలో నిర్మూలించే విధంగా అందరం కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.క్షయవాదికి తగిన మందులు వాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ సిబ్బంది మరియు సిహెచ్ మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు




# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

మొదటిపేజీ తరువాయి

ఆ రైతులతో మాట్లాడి, వారికి జరిగిన నష్టాన్ని ఆరా తీశారు.లింగాల మండలంలో ఈదురు గాలులు, అకాల వర్షాలతో దాదాపు 4 వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా. రైతులను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ" చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే, పంటలకు సంబంధించి 2023–24 ప్రీమియమ్ కట్టకపోవడంతో ఖరీఫ్ రైతులు నష్టపోయారు. ఆ తర్వాత 2024–25కు సంబంధించిన ప్రీమియమ్ కూడా ఆయన కట్టలేదు. దీన్నే మేము గట్టిగా ప్రశ్నిస్తున్నాం. అసలు ఉచిత పంటల బీమా ఉందా? లేదా? దశల వారీగా ఎత్తేస్తామన్నారు. ఈ ప్రభుత్వం అదే పని చేస్తోందా? చంద్రబాబుగారి పుణ్యాన ఇప్పటికే అనేక పంటలకు తీవ్ర నష్టం జరిగింది. ధాన్యం రంగు మారింది. అన్ని రకాల పంటలు నష్టపోయాయి. మొక్కజొన్న, జొన్న పంటలకు కూడా భారీగా నష్టం వాటిల్లింది. వరసరగా రెండేళ్ల ఖరీఫ్ సీజన్‌లో అదే జరిగింది. ప్రభుత్వం వెంటనే మానవతా దృక్పథంతో వ్యవహరించాలి. పంటలకు ఇన్సూరెన్స్ కట్టాలి. ఈ–క్రాప్ పక్కాగా నమోదు చేయాలి. ప్రతి రైతు పంటల వివరాలు ఈ–క్రాప్ కింద నమోదు చేసి, నష్టం జరిగితే వారికి ఇన్సూరెన్స్ వచ్చేలా చూడాలి. ఎవరూ ఇన్సూరెన్స్ కట్టలేదన్న పరిస్థితి ఉత్పన్నం కాకూడదు.

రైతులకు పెట్టుబడి సాయం కూడా ఇవ్వడం లేదు. గతంలో మా ప్రభుత్వ హయాంలో రూ.13,500 ఇచ్చాం. చంద్రబాబుగారు తాము అధికారంలోకి వస్తే రూ.26,000 ఇస్తానన్నాడు. కానీ, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఇంకా సున్నా వడ్డీ పంట రుణాలకు మంగళం పాడారు. రైతులకు సున్నా వడ్డీ మొత్తం చెల్లించలేదు.

**నిరుపయోగంగా కోల్డ్ స్టోరేజీ:** పులివెందులలో అరటి సాగు ఎక్కువ. రాష్ట్రంలో నెంబర్ వన్. ఆ రైతులకు మేలు చేయడం కోసం ఇక్కడ రూ.25 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేశాం. ఎన్నికలకు ముందే దాన్ని ప్రారంభించాం.కానీ, ఈ ప్రభుత్వం దారుణంగా వ్యవహరించి, టెండర్ పిల్చి యూజర్ ఏజెన్సీకి అప్పగించడం లేదు. అంత కపటప్రేమ రైతులపై ఉంది. ఈ కోల్డ్ స్టోరేజీ సామర్థ్యం 500 మెట్రిక్ టన్నులు.దాన్ని టెండర్ ద్వారా యూజర్ ఏజెన్సీకి అప్పగిస్తే రైతులకు మేలు జరిగేది. కానీ, ఆ పని చేయకుండా ఈ కోల్డ్ స్టోరేజీని వాడుకోకుండా వదిలేశారు. ఇప్పుడు యూజర్ ఏజెన్సీ ఉండి ఉంటే, వారు పంట కొనుగోలు చేసేవారు. మరోవైపు రైతులు తమ పంటను ఇక్కడ దాచుకునే వీలుండేది.

**దారుణంగా పతనమైన పంటల ధర:** రాష్ట్రంలో వర్షాలు, ఈదురుగాలులలో ఇప్పటికే పంటలకు తీవ్ర నష్టం జరగ్గా, మరోవైపు ధరలు కూడా దారుణంగా పడిపోయాయి. నెల క్రితం రూ.26వేల ధర ఉంటే, ఇప్పుడు రూ.9 వేలకు పడిపోయింది. అయినా కొనుగోళ్లు లేవు. ఇంకా కొన్ని చోట్ల రూ.6 వేలకు పడిపోయింది.ప్రభుత్వం ఎక్కడా రైతును పట్టించుకోవడం లేదు.మిర్చిది అదే పరిస్థితి. ధాన్యం కొనుగోలుదీ అదే పరిస్థితి.టన్ను ధాన్యంలో రైతులు టన్నుకు రూ.300 నుంచి రూ.400 వరకు నష్టపోతున్నారు. మిర్చి రూ.11,800 కు కొంటామన్నారు. ఒక్క కేజీ కూడా కొనలేదు. పెసరు, శనగలు, మినుములు, కందులు.. ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు.గతంలో చీనీ పంటకు వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో టన్నుకు లక్ష వరకు వచ్చింది. స్యూట్ (కమిషన్) లేకుండా రైతులకు మేలు చేయగా, ఈరోజు అదే ధర కేవలం రూ.23 వేలు, రూ.18 వేలు, రూ.15 వేలు మాత్రమే.

**ప్రతి రైతుకు ఇదే నా భరోసా:** 4 వేల ఎకరాల రైతులకు ఒకటే భరోసా ఇస్తున్నాను. ప్రభుత్వంపై ఒత్తిడి కోసమే నా ఈ పర్యటన. చంద్రబాబునాయుడు కచ్చితంగా ఇక్కడి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి. ఇన్సూరెన్స్ సొమ్ము కూడా రావాలి. అది రాకపోతే, వచ్చేది మన ప్రభుత్వమే. చూస్తుండగానే ఏడాది గడిచిపోయింది. మూడేళ్లు ఓపిక పట్టండి. వచ్చేది మన ప్రభుత్వమే. మన ప్రభుత్వం ఏర్పడగానే నెల రోజుల్లోనే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాం. అలాగే రైతులకు రాని ఇన్సూరెన్స్ కూడా కల్పిస్తాం. ప్రతి రైతు ముఖంలో సంతోషం కనిపించేలా చేస్తాం. అవే కాకుండా, ప్రతి రైతుకు 2023లో ఇచ్చినట్లుగా రూ.50వేలు ఇస్తాం. ఇది ప్రతి రైతుకు భరోసా ఇస్తూ చెబుతున్నానంటూ, పార్టీ తరపున కూడా రైతులకు సాయం చేసేందుకు ప్రయత్నిస్తామని" వైయస్ జగన్ వివరించారు.

# భార్గవ్...భార్గవ్...భార్గవ్..

మొదటిపేజీ తరువాయి

పేరుకే కూటమి ప్రభుత్వం ఉన్నా వైసీపీ కార్పొరేటర్ ల హవ్వాతో కార్పొరేషన్ ఇంకా కంపుకొట్టుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇంతటి ఘనకార్యం లో కీలక భాగస్వామ్యం అయిన బ్రోకర్ భార్గవ్ బాగోతం చేపల మార్కెట్ బీల్డింగ్ వ్యవహారం లో మరొక్క సారి బహిర్గతం అయింది.అక్కడ నిర్మాణం లో ఉన్న బీల్డింగ్ అనుమతి ఒకటి అయితే నిర్మాణం తీరు ఇంకొక లా ఉందని తెలిసిన ప్లానింగ్ సెక్రటరీ, టిపిఓ ,సిటీ ప్లానర్ లు చేతులు తడపడం తో మెస్త్రీ నాయకత్వంలో నిర్మాణ భవనం రోజుకొక రూపు రేకలు మార్చుకుంటూ ఉందని చెప్పాలి. గతంలో ఒక ప్రముఖ దినపత్రికలో వచ్చిన కథనం ఆధారంగా అక్రమ నిర్మాణం స్లాబుకు కన్నాలు వేసి ఆ కథనం రాకుండా ఆమ్యామ్యా చేసుకుని అర్ధరాత్రి మళ్ళీ నిర్మాణం మొదలుపెట్టారు.ఆ విషయం అనోట ఈ నోట విని కథనాలు వస్తే కంటితుడుపు చర్యగా కన్నాలు వేసి కాసులు ముట్టడం తో సంబంధిత కార్పొరేషన్ అధికారులు కామ్ గా ఉన్నారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి.ఆ అక్రమ నిర్మాణం పై అనేక రకాల పుకార్లు షికార్లు చేస్తుంటే టిపిఓ మాత్రం సమాచారం కోసం ప్రయత్నం చేసిన స్పందించక పోవడం గమనార్హం.ఇక ఈ అధికారుల అవినీతి కి అడ్డుకట్ట వేసే వారు లేరా అన్న మీమాంసకు పరిస్థితులు దదారితీ స్తున్నాయి.చూడాలి మరి ఈ సిటీ ప్లానర్ చిత్రాలు ఇంకెంత కాలం కొనసాగుతాయో నని.

# రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదు

మొదటిపేజీ తరువాయి

ఎండ వేడిమి సమాచారాన్ని మొబైల్ అలెర్ట్స్ ద్వారా ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియజేసి...వారు ఎండలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ముందస్తు జాగ్రత్తల ద్వారా వడదెబ్బ మరణాలు నివారించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. మార్కెట్లు, బస్టాండ్లు, కూలీ అడ్డాలు, ఇతర జన సమూహం ఉండే ప్రాంతాల్లో ప్రభుత్వ పరంగా చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.

స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వ శాఖల పరంగా సహకారం అందించాలని సూచించారు. 2014-19 మధ్య కూడా ప్రజలకు ఉచితంగా ప్రభుత్వం తరుపున మజ్జిగ అందించామని....ఈసారి కూడా ఎండలు తీవ్రంగా ఉండే ప్రాంతాల్లో మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాయలసీమతో పాటు ప్రకాశం జిల్లాలో పశుగ్రాసం కొరతతో పాటు పశువులకు తాగునీరూ లభించని పరిస్థితి ఉంటుందని, ఇలాంటి ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పశువులకు నీరు అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. కూటమి ప్రభుత్వం మనసున్న ప్రభుత్వం అనేది గుర్తెరిగి అధికారులు తమ ఆలోచనలను అమలు చేయాలని సీఎం అన్నారు. వేసవిలో పశువులు, పక్షుల దాహాన్ని తీర్చుకోడానికి ఇబ్బందులు పడకుండా సాధ్యమైనంత వరకు నీటి సదుపాయం కల్పించాలని అన్నారు.

పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలుపాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని, తప్పనిసరిగా తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలు, కార్చిచ్చులపై అప్రమత్తంగా ఉండాలని, డ్రోన్లతో పర్యవేక్షించాలని సూచించారు. ఎవరైనా బాధ్యతా రాహిత్యంగా కార్చిచ్చుకు కారణం అయినట్లు తెలిస్తే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.

అగ్నిప్రమాదాలు జరిగే అస్కారం ఉండేపరిశ్రమల్లో మరితం అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. మున్సిపాలిటీల్లో నీటి సమస్య పరిష్కారానికి అవసరమైన రూ.39 కోట్లు విడుదలకు కూడా సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నీటి లభ్యత పెంచేందుకు గ్రామాల్లో నరేగా ద్వారా ఫాం పాండ్స్ నిర్మాణం, చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు. అదే విధంగా వేసవిలో నరేగా కూలీలకు అదనపు పనిదినాలు మంజూరు చేయడంతో పాటు...వారికి పని ప్రాంతంలో నీళ్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల లోపు ఉపాధి హామీ కూలీలు పనులు ముగించుకుని ఇంటికి చేరుకునేలా చూడాలన్నారు. ప్రజలు, ఉపాధి కూలీలు, ప్రయాణికులు వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటలలోపు బయట ప్రాంతాల్లో పని అప్పగించకుండా చూడాలని సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో బెడ్లు, వైద్యులు, వడదెబ్బకు ట్రీట్మెంట్ అందించే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటి నుంచే దోమల నివారణ చర్యలు చేపట్టాలని...తద్వారా మారుమూల ప్రాంతాల ప్రజలు వ్యాధుల భారినపడకుండా చూడాలన్నారు. ఈ సమీక్షలో సీఎస్ విజయానంద్‌తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.


# ఎంపీల జీతం రూ.1 లక్ష నుంచి లక్షలకు పెంపు

మొదటిపేజీ తరువాయి

ఐదేళ్ల సర్వీసు తర్వాత అదనంగా లభించే పింఛన్ రూ.2,000 నుండి రూ.2,500కి పెంచారు. పార్లమెంటు సమావేశాల సమయంలోనే ఈ పెంపు నిర్ణయం తీసుకోవడం గమనార్హం. 2018లో చివరిసారిగా ఎంపీల వేతనాల్లో మార్పులు చేశారు. ఆ సమయంలో ద్రవ్యోల్బణం, జీవన వ్యయాన్ని పరిగణనలోకి తీసుకొని, ఎంపీల మూల వేతనం రూ.1 లక్షగా నిర్ణయించారు. అప్పటి నుంచి ఎంపీలకు కార్యాలయ నిర్వహణ, ఓటర్లతో సంబంధాలు కొనసాగించేందుకు నియోజకవర్గ భత్యంగా రూ.70,000, కార్యాలయ నిర్వహణ ఖర్చుల కోసం రూ.60,000, రోజువారీ భత్యంగా రూ.2,000 లభించేవి.తాజా సవరణ ప్రకారం, వీటిని కూడా పెంచనున్నారు. ఎంపీలకు ఫోన్, ఇంటర్నెట్ వినియోగానికి ప్రత్యేక భత్యం లభిస్తుంది.వార్షికంగా 34 ఉచిత దేశీయ విమాన ప్రయాణాలు, ఎప్పుడైనా ఫస్ట్ క్లాస్ రైలు ప్రయాణం చేసే అవకాశం ఉంటుంది.రోడ్డు మార్గంలో ప్రయాణిస్తే మైలేజ్ అలవెన్స్ పొందే వీలుంటుంది.అంతేకాకుండా సంవత్సరానికి 50,000 యూనిట్ల ఉచిత విద్యుత్, 4,000 కిలోలీటర్ల ఉచిత నీరు అందజేస్తారు. ఎంపీల ఐదేళ్ల పదవీకాలంలో ఢిల్లీలో అద్దె లేని నివాస సౌకర్యం లభిస్తుంది.సీనియారిటీ ఆధారంగా హాస్టల్ గదులు, అపార్ట్‌మెంట్లు లేదా బంగ్లాలు కేటాయిస్తారు. అయితే అధికారిక వసతిని ఉపయోగించకూడదనుకునే ఎంపీలు, నెలవారీ గృహ అద్దె భత్యం పొందే అర్హత కలిగి ఉంటారు. నూతన వేతనాలు భత్యాల పెంపుతో ఎంపీల జీవిత విధానం మరింత లాభదాయకంగా మారనుంది.అయితే ప్రజలకు సేవ చేయడంలో ఈ పెంపు ఎంతవరకు ప్రభావం చూపిస్తుందనేది గమనించాల్సిన విషయం. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# రుషికొండ బీచ్ లో బ్లూఫ్లాగ్ ఎగురవేసిన కందుల దుర్గేశ్

ప్రజాభూమి, విశాఖ:-



మంత్రి కందుల దుర్గేశ్ రుషికొండ బీచ్ లో బ్లూఫ్లాగ్ ఎగురవేశారు. కొన్ని రోజుల క్రితం రుషికొండ బీచ్ బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ ను డెన్మార్క్ సంస్థ నిలిపివేసింది. అయితే బీచ్ లో పరిస్థితులు చక్కదిద్దడంతో మళ్లీ బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ లభించింది. రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ కు సంస్థ ప్రతినిధులు బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ నేపథ్యంలో మంత్రి బ్లూఫ్లాగ్ ను ఎగురవేశారు.ఈ సందర్భంగా కందుల దుర్గేశ్ మాట్లాడుతూ... అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేందుకు బ్లూఫ్లాగ్ తోడ్పడుతుందని చెప్పారు. బీచ్ పరిశుభ్రంగా ఉండేందుకు పర్యాటకులు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. ఏపీలో బీచ్ పర్యాటకానికి మరింత ఊతమిచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. బ్లూఫ్లాగ్ పునరుద్ధరణ కోసం కృషి చేస్తామని మాట ఇచ్చామని... ఆ మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. మరికొన్ని ఇతర బీచ్ లకు కూడా బ్లూఫ్లాగ్ గుర్తింపు కోసం ప్రతిపాదనలు పంపామని తెలిపారు.

# కేసీఆర్ శాసనసభకు హాజరుకావడం లేదని గజ్వేల్ ప్రజలు పాదయాత్రతో వచ్చి ఫిర్యాదు చేశారు -రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

మాజీ ముఖ్యమంత్రి, శాసనసభ్యుడు కె. చంద్రశేఖర్ రావు శాసనసభకు హాజరుకాకపోవడం వల్ల తమ నియోజకవర్గానికి సంబంధించిన ప్రజా సమస్యలు సభలో ప్రస్తావనకు రావడం లేదని గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన పలువురు తనకు ఫిర్యాదు చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక ట్వీట్ ద్వారా తెలియజేశారు.

గజ్వేల్ నియోజకవర్గం నుంచి నర్సారెడ్డి సారథ్యంలో వందలాది మంది పాదయాత్రగా వచ్చి తనను కలిశారని ముఖ్యమంత్రి తెలిపారు. వారిని చూస్తే ఆనాడు గజ్వేల్ గడ్డపై నిర్వహించిన 'దళిత - గిరిజన దండోరా' కార్యక్రమం గుర్తుకువచ్చిందని ఆయన అన్నారు. కేసీఆర్ సభకు హాజరుకాకపోవడంతో తమ నియోజకవర్గ సమస్యలు సభలో చర్చకు రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు.ప్రజా సమస్యల పట్ల నర్సారెడ్డి బాధతో, బాధ్యతతో వ్యవహరిస్తున్న తీరు అభినందనీయమని ముఖ్యమంత్రి కొనియాడారు. గజ్వేల్ పట్ల తనకు ప్రత్యేక అభిమానం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఆ నియోజకవర్గం ప్రజల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## ఎస్ఎల్బీసీ సహాయక చర్యలు... రేవంత్ కీలక ఆదేశాలు

ఎస్ఎల్బీసీ టన్నెల్ లో సహాయక చర్యలు చేపట్టి నెల రోజులు దాటినప్పటికీ ఆశించిన ఫలితం రాలేదు. ఇప్పటి వరకు ఒక మృతదేహాన్ని మాత్రమే వెలికి తీశారు. ఈ క్రమంలో ఎస్ఎల్బీసీ సహాయక చర్యలపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణ కోసం సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు. సహాయక చర్యలు నిరంతరం కొనసాగేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. సహాయక చర్యలు త్వరగా జరిగేలా చూడాలని చెప్పారు. సహాయక చర్యలకు కేంద్రం నుంచి అవసరమైన అనుమతులను త్వరగా తీసుకోవాలని ఆదేశించారు. ప్రణాళికాబద్ధంగా సహాయక చర్యలను నిపుణుల సలహాలతో ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు.

# ఉల్లాస్ - నవభారత సాక్షరతా కార్యక్రమము

ప్రజాభూమి పలాస:



వయోజనులైన నిరక్షరాస్యుల్లో అక్షర కాంతులు నింపేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. అందులో భాగంగానే వజ్రపుకొత్తూరు మండలంలోని గోవిందపురం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వయోజనులైన నిరక్షరాస్యుల్లో అక్షర కాంతులు నింపేందుకు 'నవభారత సాక్షరతా' కార్యక్రమం సి ఎఫ్ ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు మరియు వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ పాల్గొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో విద్యశాఖ సమన్వయంతో 15 నుంచి 50 ఏళ్లలోపు నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడానికి స్వయం సహాయక సంఘాల సభ్యులకు చదువు నేర్పనున్నారు అని తెలిపారు.


ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంట సత్యం, కో ఆప్షన్ సభ్యులు పాలవలస వేణుగోపాల్, లావేటి శంకరరావు మరియు సి ఎఫ్ లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు

# పలాస బాగుపడటం ఇష్టం లేదా?



ప్రజాభూమి పలాస:

పలాస ప్రాంతం బాగుపడటం వారికి ఇష్టం లేదేమో అందుకే అభివృద్ధిని అడ్డుకుంటున్నారు రైతులను ప్రజలను మభ్య పెడుతూ ఓ రంగు జెండా పట్టుకుని ఓ మూడు బృందాలు పర్యటిస్తున్నారు మంచి జరుగుతుంటే అడ్డుకునేందుకు పన్నుతున్న కుట్రలో ఎవరున్నారో బాగా తెలుసు అయితే ఈ అంశంపై టిడిపి శ్రేణులు కూడా స్పందించాల్సిన సమయం వచ్చింది ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన ఆవశ్యకత ఉందంటూ పలాస ఎమ్మెల్యే టిడిపి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు స్థానిక కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పలాస ప్రాంతం అభివృద్ధికి చిత్తశుద్ధితో తాను ముందుకు వెళ్తుంటే కొంతమంది కుయుక్తులు పన్ని అభివృద్ధిని అడ్డుకునేందుకు ఎత్తుకడలు చేస్తున్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో టిడిపి ప్రభుత్వ హయాంలో శంషాబాద్ ఎయిర్పోర్ట్ నిర్మాణ సమయంలో కూడా అప్పటి ప్రతిపక్ష నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తే కు గ్రామాన్ని అతిపెద్ద పట్టణముగా మార్చిన ఘనత చంద్రబాబు నాయుడు కి దక్కిందని గుర్తు చేశారు అయితే పలాస నియోజకవర్గం లోని మందస వజ్రపుకొత్తూరు మండలాల్లో కార్గో ఎయిర్పోర్ట్ నిర్మిస్తే ఈ ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని అక్కడ భూములు ధరలు పెరిగి ప్రజల జీవన ప్రమాణాలు ఉన్నత స్థితికి వెళ్తాయని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు తనకు గాని తమ పార్టీ నాయకులకు గానీ ఆ ప్రాంతంలో భూములు లేవని గుర్తు చేస్తూ ఈ ప్రాంతాభివృద్ధిని అడ్డుకునేందుకు కొంతమంది ప్రతిపక్ష నాయకులతో కలిసి కొన్ని సంఘాల పేరిట ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు వైసీపీ ప్రభుత్వం హయాంలో మాజీ మంత్రితో పాటు ఆయన అనుచరులు కొండలను మింగేస్తూ పర్యావరణాన్ని విధ్వంసం చేస్తుంటే ఆ సంఘాలు ఆ వర్గాలు ఎటుపోయాయని సొరకాలు అంటించాడు అయితే ఏర్పోర్ట్ ఈ ప్రాంతానికి వస్తే జరిగే అభివృద్ధికి సంబంధించి శంషాబాద్ ఎయిర్పోర్ట్ ని ఉదాహరణగా తీసుకొని త్వరలో డాక్యుమెంటరీ తయారు చేయనున్నట్లు ఆమె వెల్లడించారు ఒడిశాలోని భువనేశ్వర్ నుంచి భోగాపురం వరకు ఒక కార్బో ఎయిర్ పోర్ట్ కూడా లేదని అక్కడి నుంచి ఎగుమతి దిగుమతులు జరిగిన నేపథ్యంలో ఆ ప్రాంతీయ లకు మరింత ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు ప్రస్తుతం కేంద్ర మంత్రిగా చంద్రపు రామ్మోహన్ నాయుడు రాష్ట్ర మంత్రిగా అచ్చం నాయుడులు ఎవరు కాలం అనుకూలించిందని ఇలాంటి తరుణం మళ్ళీ రాకపోవచ్చు అని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు ఎయిర్పోర్టును తమ ప్రాంతాల్లో నెలకొల్పాలని భూ సమీకరణ అంశాలు సైతం అడ్డంకులు కావని ఎప్పటికే టెక్కలి ఇచ్చాపురం నియోజకవర్గం నేతలు సముకుత వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు ఏది ఏమైనప్పటికీ టిడిపి సీనులంతా ఎయిర్పోర్ట్ నిర్మాణ ఆవశ్యకత ఈ ప్రాంత అభివృద్ధిపై పాటుపడి ఉన్న అంశాలను ప్రజలకు వివరించాలని కోరారు తెలుగుదేశం పార్టీలోని నాయకులకు కె ఎస్ ఎస్ (కుటుంబ సాధికార సభ్యుడు)సభ్యత్వం తప్పనిసరిగా ఉండాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు స్థానిక టిడిపి కార్యాలయంలో పలాస కాశిబుగ్గ మున్సిపాలిటీ పలాస మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలతో ఆదివారం విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులు గాని ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు గాని పార్టీ సభ్యత్వంతో పాటు జేఎస్ఎస్ సభ్యత్వం కూడా కలిగి ఉండాలని వివరించారు.



అక్టోబర్,



## క్షయ వ్యాధి నివారణ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

ప్రజాభూమి ముద్దనూరు




క్షయ వ్యాధి నివారణ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగార్జున పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిసోమవారం క్షయ వ్యాధి నివారణ దినోత్సవం డాక్టర్ నాగార్జున ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీ బి ని ప్రపంచం నుండి పూర్తి గా నియంత్ర ణ చేసే దానికి ప్రతి ఒక్క వైద్య ఉద్యోగి సిద్ధం కావాలని డాక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రజలకు ఈ వ్యాధి పట్ల తగిన జాగ్రత్తలు తీసుకొనే విధంగా ఆరోగ్య విద్య ద్వారా చైతన్య పరచాలని అన్నారు. అలాగేవ్యాధి లక్ష ణాలు ప్రజల కు సిబ్బంది వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండలఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు శోభకుమారి, రామారావు, స్టాఫ్ నర్స్ రమాదేవి ల్యాబ్ టెక్నీషియన్ జాసన్, ఫార్మసిస్ట్ జగదీశ్,హెల్త్ అసిస్టెంట్ ఓబులేష్, వైద్యసిబ్బంది ఇందిరమ్మ, లక్ష్మీదేవి,రమాదేవి, సి హెచ్ ఓ లు సనా, వాణి, ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## చవ్వా విజయశేఖర్ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన కడప జిల్లా టిడిపి అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ప్రముఖ పారిశ్రామికవేత్త దుష్యంత్ రెడ్డి తండ్రి చవ్వా విజయ శేఖర్ రెడ్డి మృతి చెందిన వార్త తెలుసుకున్న టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు,కడప జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ రెడ్డి, టిడిపి నాయకులు విశ్వనాథ రెడ్డి, దేవిరెడ్డి సంజీవరెడ్డి లు సోమవారం ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంత రం వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, ఆయన మృతి తీరని లోటని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు మాధవ రెడ్డి, జఫరుల్లా,సుదర్శన్ రెడ్డి,లోమడ మోహన్ రెడ్డి,వలి తదితరులు పాల్గొన్నారు.


## సిఎంఆర్ఎఫ్ చెక్కలను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!


ప్రజాభూమి,చంద్రగిరి:



నియోజకవర్గ పరిధిలోని చంద్రగిరి,తిరుపతి రూరల్,పాకాల, రామచంద్రాపురం, యర్రావారిపాలెం మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయ నిధి ద్వారా సుమారు 17 లక్షల 37వేల 521 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకొన్న స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళారు . తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలుజారీ చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పులివర్తి నాని అందించారు. కష్టకాలంలో మా కుటుంబాన్ని అదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి , ఎమ్మెల్యే పులివర్తి నానికి ప్రత్యేక ధన్యవాదాలను భాధిత కుటుంబ సభ్యులు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగానికి అంకురార్పణ..!






ప్రజాభూమి, చంద్రగిరి:

శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మార్చి 25న జరుగనున్న పుష్పయాగానికి సోమవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది.సాయంత్రం 6 గంటలకు పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం చేపట్టారు.మార్చి 25న ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు.బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకులు, అధికార అనధికారులు, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్లు రాజకుమార్, రమేష్, ఇతర అధికారులు ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## దాతల సహాయం

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



విజయవాడలో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయానికి ఆఫీసు నందు ఉపయోగించుకొనుటకు గోద్రెజ్ ఐరన్ సేఫ్ మరియు కార్యాలయ అవసరార్థం ఆఫీస్ టేబుల్ ను మరియు మంచినీళ్ళ టాప్ నకు వాటర్ ట్యాంకునకు ఎక్కించుటకు ఉపయోగపడు లక్ష్మి కంపెనీ మోటర్ ను పేర్లు తెలియజేయుటకు సముఖత చూపని దాతలు సుమారుగా 15 వేల రూపాయల సొమ్ముతో పైన పేర్కొన్న వస్తువులను విరాళంగా అందించడమైనది. ఠాగూర్ గ్రంథాలయానికి ఉపయోగపడు వస్తువులను బహుమతిగా ఇచ్చిన దాతలను గ్రంథాలయ అధికారిని శ్రీమతి కే రమాదేవి మరియు సిబ్బంది జి ఉమా రాణి, రమేష్ , ధనలక్ష్మి, రాంబాబు మరియు కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడమైనది.

## 27న విజయవాడలో ముస్లింసోదరులకు ఇఫ్తార్ విందు- హాజరుకానున్న ముఖ్యమంత్రి

**- ఆధ్యాత్మిక కార్యక్రమం విజయవంతానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి**
**- సన్నద్ధత సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 27న ముస్లిం సోదరులకు విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని.. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు ఇఫ్తార్ విందు రాష్ట్రస్థాయి కార్యక్రమం సన్నద్ధతపై చర్చించేందుకు కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం సజావుగా జరిగేందుకు అధికారులు ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేయాలని.. విందుకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు తాగునీటికి, చేతులు శుభ్రం చేసుకునేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అవసరం మేరకు పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసి ఆవరణ ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, మొబైల్ టాయిలెట్లు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసు శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వీవీఐపీలు, వీఐపీలు, ఇతర ప్రముఖులు, మతపెద్దలు తదితరులు కార్యక్రమానికి హాజరుకానున్న నేపథ్యంలో ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, పార్కింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రత్యేకంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్‌కు కూడా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, వక్ఫ్‌బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ యాకుబ్ బాషా, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బాని, వక్ఫ్ ఇన్స్పెక్టర్ ఖాజా మస్తాన్, మైనార్టీల ప్రతినిధులు నాగుల్ మీరా, ఎంఎస్ బేగ్, ఫతావుల్లా, ఫిరోజ్, రఫీ, ఖాజా, సత్తార్, ఫైజాన్, షమీ, షకీల్ తదితరులతో పాటు రెవెన్యూ, పోలీస్, వీఎంసీ, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి...అధికారులు అర్జీదారులసమస్యలపై సానుకూలంగా స్పందించాలి...

**జిల్లా స్థాయిపీజిఆర్ఎస్‌కు 133 ఆర్జీలు నమోదు..**
**జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ.**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా (పిజిఆర్ఎస్) అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ ప్రజల నుండి 133 అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ లో నమోదవుతున్న అర్జీలకు నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అర్జీలు ఏ స్థాయిలోనూ పెండిరగ్ ఉండరాదన్నారు. అర్జీదారుల సమస్యను అధికారులు ఓపిగ్గా విని పరిష్కార మార్గాన్ని తెలపాల్సిన బాధ్యత ఉందన్నారు. సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు. అర్హతను పరిశీలించాలని, అనర్హత ఉంటే తగిన కారణాలను అర్జీదారునికి వివరించాలన్నారు. పరిష్కారమైన అర్జీదారులతో ఐవీఆర్ఎస్ ద్వారా ఉన్నతాధికారులు వారి సంతృప్తి స్థాయిని తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను అవసరమైతే సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరి పరిష్కారం ఉండాలన్నారు. గడువులోగా పరిష్కరించాల్సిన అర్జీలపై అధికారులు దృష్టి పెట్టాలని, గడువు తీరిన అర్జీలు ఏ శాఖలోనూ పెండిరగ్ ఉండరాదని కలెక్టర్ అన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పిజిఆర్ఎస్ దరఖాస్తులపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు. ప్రజల నుంచి 133 ఆర్జీలు రాగా రెవెన్యూ శాఖకు సంబంధించి 41, పోలీస్ 21, యంఎయుడి 17, పంచాయతీరాజ్ 11, డిఆర్‌డిఏ 5, ఉపాధి కల్పన 5, సర్వే 5, సహకార సంఘం 4, పౌరసరఫరాలు 3, హెల్త్ 3, ఏపిసిపిడిసిఎల్ 2, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం 2, పశుసంవర్ధక శాఖ 2, వ్యవసాయం 2, వాణిజ్య పనులు 1, ఆర్‌డబ్ల్యుఎస్ 1, ఇరిగేషన్ 1, నైపుణ్య అభివృద్ధి 1, మార్కెటింగ్ 1, బిసి కార్పొరేషన్ 1, మత్స్య 1, విద్యా 2. ఖజాన 1 విభాగాలకు ఆర్జీలు వచ్చాయన్నారు.

కార్యక్రమంలో డిఆర్‌ఓ యం. లక్ష్మీనరసింహ, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి జి. జ్యోతి, ఏసిపి కె వెంకటేశ్వరరావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాజుపాలెం - రామవరం రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి-తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



మండలంలోని రాజుపాలెం నుండి రామవరం వెళ్లే ప్రధాన రోడ్డు పనులను త్వరతగతిన పూర్తి చేయించాలని జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ %=ఒదీ% అధికారులు %ూాజు, ఙజు% లను కోరారు. రామవరం నుండి రాజుపాలెం వెళ్లే రోడ్డును ఆయన సోమవారం %=ఒదీ% అధికారులు,స్థానిక కూటమి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ రహదారి అధ్వానంగా తయారవడంతో కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్డు పనులు ప్రారంభించారు అయితే పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నా పూర్తి చేయకపోవడంపై ఆయా గ్రామస్తులు ఈ విషయాన్ని రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా రాళ్లు పైకి లేవడంతో ఆ రహదారిపై నానా అవస్థలు పడుతున్నామని ఆయా గ్రామస్తులు రమేష్ ముందు వాపోయారు. దాంతో ఈ రోడ్డును ఆయన %=ఒదీ% అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు తక్షణమే ఈ రోడ్డు నిర్మాణం పై దృష్టి సారించి త్వరగా పనులు పూర్తయ్యేలా చూడాలని కోరారు. అలాగే ఎంపీపీతోట రవి, జడ్పీటీసీ తోట గాంధీ మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను గమనించి త్వరగా రోడ్డు పూర్తిచేయాలనీ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, తామరాడ మాజీ సర్పంచ్ అనుకుల శ్రీకాంత్, కాయల మణికంఠ,ఆర్ అండ్ బి అధికారులు,పాలెం బాబీ,ఇతరులు పాల్గొన్నారు

## ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం

ప్రజా భూమి జగ్గంపేట



ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా రాజపూడి ప్రాదమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ శ్రీరాం , డాక్టర్ పూజ ఆద్వర్యంలో ఆరోగ్య సిబ్బంది అందరితో కలిసి " టి బి ఓడిపోతుంది దేశంగెలుస్తుంది" అనే నినాదంతో రాజపూడి గ్రామం బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించి టి బి నిర్మూలన కొరకు ప్రతిజ్ఞ చేయించారుఈ సందర్భంగా డాక్టర్ శ్రీరాం గారు మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు వివరించి మీ పరిసర ప్రాంతాలలో క్షయ వ్యాధి లక్షణాలు కలిగి ఉన్న వారు ఎవరైనా ఉంటే ప్రాదమిక ఆరోగ్య కేంద్రం లో ఉమ్మి పరీక్ష చేయించుకోవాలి అని తెలియజేశారు.డాక్టర్ పూజ మాట్లాడుతూ క్షయ వ్యాధి అంటు వ్యాధి అని, ఒకరి నుండి మరొకరికి నోటి తుంపర్ల ద్వారా వ్యాప్తి చెందుతుంది అని, వ్యాధి నిర్ధారణ అయితే ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉచితంగా మందులు ఇవ్వడమే కాక, మందులు వాడు కాలం లో పౌష్టికాహారంతీసుకోవడం కోసం, నేరుగా ఆ రోగి బ్యాంకు ఎకౌంటు లో నెలకు 1000 రూపాయలు ప్రభుత్వం వారు జమ చేస్తుందని తెలియజేశారు.మందులు వాడేవారు నిర్ణీత కాలంలో పూర్తిగా మందులు వాడాలి అని, మద్యలో మందులు ఆపరాదని, తెలియజేశారు.ఈ ర్యాలీలో ఉమామహేశ్వరరావు , సూపర్వైజర్‌లు, మగ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా నిలుస్తున్న ముదునూరి



ప్రజా భూమి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం, పోతులూరు గ్రామానికి చెందిన భవన కార్మికుడు బుర్రా భీమరాజు భవన నిర్మాణపు పనులు చేస్తూ గాయపడిన వారి పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసి కష్టంలో ఉన్న ప్రతి పేదవారికి అండగా ఉంటానని వైయస్సార్సీపీ నాయకుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీ కృష్ణం రాజు భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి అండగా ఉండడమే తన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొండు రాంబాబు, ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు,ఎలుగుబంటి బాబ్జి,చీప్తి నాగేశ్వరరావు,కోలా తాతబాబు, దెందుకూరి హరిరాజు, పోకనాటి వెంకటేశ్వరరావు, జువ్వల దొరబాబు,కోలా సూరిబాబు,దోమలంక బాబ్జి,అంబటి గణేష్ తదితరులు పాల్గొన్నారు





## రైతు బజార్ ను తెరిపించండి

**- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్**

ప్రజాభూమి, వేంపల్లె

ఏడాది కాలంగా నిరుపయోగంగా ఉన్న రైతు బజార్ ను తెరిపించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదికలో డిఆర్ఓ ను కలిసి వినతి పత్రం సమర్పించారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను దళారులకు కాకుండా నేరుగా వినియోగదారులకు అమ్ముకోవాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం రూ. 1.20 కోట్ల రూపాయల తో రైతు బజార్ నిర్మిస్తే అధికారుల నిర్లక్షం కారణం గా ప్రారంభానికి నోచుకోకపోవడంతో గత ఏడాది ఆగస్టు 18న రైతులతో కలసి ధర్నా నిర్వహించడం జరిగిందని చెప్పారు. అందుకు స్పందించిన జిల్లా సంయుక్త అధికారి అదితి సింగ్ వెంటనే ప్రైవేటు స్థలంలో ఉన్న కూరగాయల మార్కెట్ తీసివేసి రైతు బజార్ ను ప్రారంభించండి అంటూ ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు. ఐతే పంచాయతీ గేటు కాలం ఈ నెల ఆఖరున పూర్తవుతుంది కాబట్టి రైతు బజార్ ను తెరిపించాలని డిఆర్ఓ ను కోరగా ఆయన వెంటనే స్పందించి అక్కడే ఉన్న జిల్లా మార్కెటింగ్ అధికారి ఆజాద్ ను పిలిపించి సమస్యను పరిష్కరించాలని చెప్పగా త్వరలోనే రైతు బజార్ ను ప్రారంభించే లా చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్ కుమార్, బిజెపి కార్యాలయ కార్యదర్శి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో టెంట్ దగ్ధం

ప్రజా భూమి, జీలుగుమిల్లి




ఉదయం నుండి పూజలు నిర్వహింపజేశారు హెూమం నిర్వహిస్తూ ఉండగా హెూమం లోని కొబ్బరికాయ పేలి టెంట్ హౌస్ దగ్ధమైనట్లు స్థానికులు తెలిపారు. జీలుగుమిల్లి మండలం ములగలంపల్లి పంచాయతీలో ఓం నారాయణ ఆదినారాయణ 17 వార్షికోత్సవ సందర్భంగా పూజలు వ్రతాలు అనంతరం హెూమం నిర్వహిస్తున్న ఈ ప్రమాద సంఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు. టెంట్ హౌస్ తో పాటు ఫర్నిచర్, మైకు సామాగ్రి, పూజ సామాగ్రితో సైతం ఆహుతయ్యాయి. ఇంత సంఘటన జరిగినా ఏ ఒక్కరికి కూడా ప్రమాదం జరగకపోవడం దేవుని మహత్యంగా చెప్పు కుంటున్నారు. దీంతో సమాప్రాయంలోని భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించారు.

## గంధం బోస్ హత్య కేసులో ఇరువురు అరెస్ట్

ప్రజాభూమి, జీలుగుమిల్లి



గంధం బోస్ హత్యాయత్నం కేసులో భార్యను ఆమె ప్రియుడ్ని అరెస్టు చేసినట్లు జీలుగుమిల్లి సి ఐ వెంకటేశ్వర రావు విలేకరుల సమావేశంలో చెప్పారు. ఆయన కథనం ప్రకారం జీలుగుమిల్లి మండలం లో సంచలనం సృష్టించిన హత్య కేసును ఛేదించిన నట్లు చెప్పారు.తాటియాకులగూడెం గ్రామం లో ఇంట్లో నిద్రిస్తున్న గంధం.బోస్(36) అనే వ్యక్తి పై దాడి చేసి హత్య చేసిన కేసు లో ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసిన ఆయన చెప్పారు.అక్రమ సంబంధం నేపథ్యం లో నే హత్య చేసినట్లు ఒప్పుకున్న ముద్దాయిలు లను అరెస్ట్ చేసినట్లు చెప్పారు.భార్య శాంతి కుమారి,ఆమె ప్రియుడు సొంగ గోపాల్ అను ముద్దాయిలను అరెస్ట్ చేసిన రిమాండ్కు తరలిస్తున్నట్లు చెప్పారు. కేసును పారదర్శకంగా ఏలూరు, గణపవరం, టీ నర్సాపురం స్టేషన్ నుండి ఆ అధికారుల సమక్షంలో రాజకీయ కోణంలో కూడా పరిచయం చేసినట్లు చెప్పారు. మీరు ఇరువురు అనంతరం కూడా కేసును పూర్తిస్థాయిలు విచారించినట్లు చెప్పారు. కేసులు తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించిన వారి పైన కూడా చర్యలు తీసుకోవడానికి వెనుకడు బొమ్మని చెప్పారు. ఈ కార్యక్రమంలో పి ప్రవీణ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాభూమి, రామచంద్రపురం.



క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ లక్ష్మీ ప్రసన్న పేర్కొన్నారు. సోమవారం వెల్ల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ ర్యాలీని నిర్వహించినారు. డాక్టర్ వి వి లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ ప్రజలందరూ క్షయ వ్యాధి పట్ల శ్రద్ధ వహించాలని భారతదేశంను క్షయ వ్యాధి రహితముగా ఉంచాలని తెలిపారు. తెమడ తో కూడిన దగ్గు, అలసట, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గటం,చాతిలో నొప్పి, జ్వరము వంటి లక్షణాలు ఉంటే తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. డాక్టర్ అలేఖ్య గ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులకు ఇంటి వద్దనే ఆశాల ద్వారా మందులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, ధూమపానం, మద్యం సేవించడం ఆపుకోవటం వలన సురక్షితంగా ఉంటారని తెలిపారు. డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు మాట్లాడుతూ ప్రస్తుతం, వెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 11 మందికి, ద్రాక్షారామ ఆరోగ్యం కేంద్రం పరిధిలో 13 మందికి, రామచంద్రపురం పట్టణ పరిధిలో 28 మందికి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కే శ్రీనివాస్, డి రాజేశ్వరి, సి హెచ్ ఓ లు, ఏఎన్ఎంలు, మగ ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలన అరికట్టేందుకే గ్రామసభ

ప్రజా భూమి గండేపల్లి .



గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ కందుల చిట్టిబాబు అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ గ్రామ సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిట్టిబాబు మాట్లాడుతూ పి 4 సర్వేపై గ్రామసభ గ్రామంలో పేదరిక నిర్మూలన అరికట్టాలని ఉద్దేశంతో సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో మంచినీరు, కరెంటు కనెక్షన్, గ్యాస్, బ్యాంక్ అకౌంట్, కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఉన్నాడా లేదా అనే అంశాలను పరిగణనలోకి తీసుకుని, నిజంగా లేని వారి జాబితా తయారుచేసి గ్రామ సభలో చదివి వినిపించి, నిజమైన పేదవారిని గుర్తించి ప్రజలు ప్రైవేట్, ప్రభుత్వ, పార్ట్నర్షిప్ పేదవారిని గ్రామంలోని ధనిక ప్రజానీకం సహాయంతో పేదరికం నుండి పైకి తీసుకురావడం జరుగుతుందన్నారు. వందరోజుల పని దినాలను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనులపై ప్రజల సమక్షంలో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుల బాబ్జి, ఉండవల్లి వరప్రసాద్, గ్రామ కార్యదర్శి తరంగిణి ,స్పెషల్ అబ్జర్వేజర్ ఎంఈఓ 2 వెంకటరెడ్డి, డిఆర్పి పి బాబురావు, ఏపీవో గంగాభవాని, టెక్నికల్ అసిస్టెంట్ అబ్బులు,ఫీల్డ్ అసిస్టెంట్, నాయకులు, పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు

## స్వచ్ఛఆంధ్ర రథసారథులు విద్యార్థులే: పాటంశెట్టి సూర్యచంద్ర

ప్రజా భూమి జగ్గంపేట




పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతగా విద్యార్థులు భావించి,మన ఇంటి శుభ్రతతో పాటు మన పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులను చైతన్యపరిచి అవగాహన పరచాలని పాటంశెట్టి సూర్యచంద్ర విద్యార్థులను కోరారు. తడిచెత్త వేరుగా,పొడిచెత్త వేరుగా ఇంటి వద్దనే విడివిడిగా పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.చెత్తను సంపద కేంద్రాలకు ఇస్తే ఆరోగ్యమని, అదే చెత్త మన ఇంటి ముందు ఉంటే అనారోగ్యమని విద్యార్థులను చైతన్యపరిచారు. పరిసరాల పరిశుభ్రత కోసం కుటుంబ సభ్యులను చైతన్యపరిచి స్వచ్ఛ పరిసరాల కోసం కృషి చేసే విద్యార్థులను గుర్తించి వారికి బహుమతులు మరియు స్వచ్ఛ విద్యార్థి సర్టిఫికెట్ ప్రధానం చేస్తామని సూర్యచంద్ర విద్యార్థులకు తెలిపారు
పంచాయతీ అధికారికి సర్వహక్కులు ఉన్నాయని అన్నారు.

## 28న బస్టాండు లో వాహనాల రుసుము వసూలు వేలం పాట

ప్రజాభూమి ముద్దనూరు

స్థానిక మేజర్ పంచాయతీలో బస్టాండు లో వాహనాల, జంతువుల శాల, రుసుముల వసూలుకై ఈనెల 28 వేలం పాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ సెక్రెటరీ నరసింహులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2025-26 సంవత్సరానికి గాను మేజర్ పంచాయతీ సంబంధించిన ఏరియాలలో పన్నులు వసూలు చేసుకున్నందుకు గాను వాహనాల రుసుము వసూలు చేసుకొనుటకు నాలుగు లక్షలు డిడి . అలాగే జంతువదశాలలో పన్ను వసూలు చేసుకుంటూ 40 వేల రూపాయల సంబంధిత బ్యాంకులలో పంచాయతీ పేరు మీదుగాడిడి తీసుకొని వేలం పాటలో పాల్గొనాలన్నారు. అలాగే అనివార్య కారణాల వల్ల వేలం పాటను రద్దు చేయుటకు

## భూముల రికార్డులు తారుమారు - తహసిల్దార్ కార్యాలయం ముట్టడి

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మండలంలోని వెల్తురువారిగూడెం, వాడపల్లికి చెందిన గిరిజనుల భూముల రికార్డులు తారుమారు చేస్తున్నారని ఆగ్రహిస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గిరిజనులు సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముట్టడి చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతుకూలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మల సురేష్ మాట్లాడుతూ రెడ్డి గణపవరం రెవెన్యూ పరిధిలో వెల్తురు వారిగూడెం, వాడపల్లి కాలనీ గ్రామాలలో గిరిజనేతరులు సాగు చేసుకుంటున్న భూములు వన్ ఆఫ్ సెవెంటీలోకి వస్తాయని, ఆ భూములపై చట్టపరంగా 1997 నుండి పోరాటం చేస్తే 2007వ సంవత్సరంలో గిరిజనులకు డి-నమూన పట్టాలు, పట్టాదారు పాసుపుస్తకాలను బుట్టాయిగూడెం మండలం తహసిల్దార్ మంజూరు చేసినట్లు తెలిపారు. 2007వ సంవత్సరం నుండి ఈ రెండు గ్రామాల గిరిజనులు (ఎస్ టి- కోయ)సుమారు 18 సంవత్సరాల బట్టి ఈ భూములలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తూ వస్తున్నట్లు స్పష్టం చేశారు. రెవెన్యూ అధికారులు ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకములపై బ్యాంకుల నుండి రుణాలు పొందుతూ అవి తిరిగి చెల్లిస్తూ, రుణాలు పొందుతూ వస్తున్నట్లు తెలిపారు. బుట్టాయిగూడెం రెవెన్యూ అధికారులు ఈ భూములకు సంబంధించిన అడంగల్ వన్- బి లను 2018 లో ఒకసారి, మరల 2024 అసెంబ్లీఎన్నికల సమయంలో మరొకసారి ఈ భూములకు సంబంధించిన అడంగల్, వన్ బి లను రికార్డుల నుండి తొలగించగా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడించగా బై మిస్టేక్ మిస్ అయ్యాయని మరలా రికార్డుల్లోకి ఎక్కించినట్లు చెప్పారు. తాజాగా మూడోసారి ఈ ఏడాది జనవరి నెలలో అడంగల్ వన్ బీ లను మరలా తొలగించిన సందర్భముగా ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో రెండు గ్రామాల ఆదివాసీలు ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడించినట్లు చెప్పారు. ఇప్పటివరకు మూడుసార్లు బుట్టాయిగూడెం రెవెన్యూ అధికారులు ఆదివాసీల భూముల రికార్డులని తారుమారు చేస్తూ వస్తున్నారని, ఆదివాసి చట్టాలను 1/70, చట్టాలను బుట్టాయిగూడెం రెవెన్యూ అధికారులు పరిగణనలోకి తీసుకోకుండా గిరిజనేతరులకు, భూస్వాములకు అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. 1/70 భూములను చట్టపరంగా సాధించి వెలుతురు వారి గూడెం, వాడపల్లి కాలనీ గ్రామాల భూమిలేని గిరిజనులకు భూములు పంచిపెట్టామని అన్నారు. ఇక ముందు మళ్లీ రికార్డులు ఏమాత్రం తారు మారు జరిగిన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కారం రాఘవ, తగరం బాబురావు, పి వై ఎల్ డివిజన్ అధ్యక్షుడు కెచ్చల పోతిరెడ్డి, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ. భూషణం, జిల్లా ఉపాధ్యక్షుడు బన్నీ వినోద్, న్యాయవాది భాషా శ్యాంబాబు, కట్టం శిరమయ్య, ఊయికే వీర్రాజు, ధర్ములా అర్జున రావు, కారం అర్జునరావు, కూరం భీమన్న, కూరం రాఘవులు గొడ్డ నాగమ్మ, మడకం శాంతకుమారి, కట్టం వెంకటలక్ష్మి, కాకి శ్యామల, రెండు గ్రామాల ఆదివాసీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం

**ఈ వారం అన్న క్యాంటీన్ దాత కీర్తిశేషులు మీసాల వెంకట్రావు శ్రీమతి మాణిక్యం దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు మీసాల రాఘవేంద్రరావు, మీసాల సత్యనారాయణ**

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు మీసాల వెంకట్రావు మాణిక్యం దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు మీసాల రాఘవేంద్రరావు, మీసాల సత్యనారాయణ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షుడు మారిశెట్టి భద్రం ముఖ్యఅతిథిలుగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ స్ఫూర్తితో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ జగ్గంపేటలో గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఈరోజు మీసాల రాఘవేంద్రరావు, సత్యనారాయణ ఆర్థిక సాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించామని ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, జీను మణిబాబు, వేములకొండ జోగారావు, యల్లమిల్లి సీఎం, దేగల సత్తిబాబు, బద్ది సురేష్, కోడూరి రమేష్, మారిశెట్టి గంగ, ఎస్ వి వి సత్యనారాయణ, కే వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై గ్రామ సభ నిర్వహించిన జగ్గంపేట గ్రామ పంచాయతీ

### పారిశుద్ధ్య కార్మికులకు ఉగాది కానుకగా నూతన వస్త్రాలు నగదు పంపిణీ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి బచ్చల నాగరత్నం అధ్యక్షతన గ్రామసభను పంచాయతీ సెక్రెటరీ శివ నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది పాల్గొని గ్రామీణాభివృద్ధికి పలు అంశాలపై చర్చించి తీర్మానలు చేశారు మొదటి అంశంలో ఇళ్లకు విద్యుత్, తాగునీటి కనెక్షన్లు, మరుగుదొడ్డి సదుపాయం, వంటగ్యాస్ కనెక్షన్లు ఇవ్వడంపై చర్చించారు. రెండో అంశం కింద మురుగు కాలువలు, మురుగునీటి వ్యవస్థ నిర్వహణ, వీధి దీపాలు, సిమెంట్ రహదారులు, ఘనవ్యర్థాల నిర్వహణపై చర్చించారు. అలాగే మూడో అంశంగా గ్రామంలో అంతర్గత రహదారుల నిర్మాణంతోపాటు ఇంకుడుగుంతలు, పంటకుంటల నిర్మాణం, ఉద్యానవన, పట్టు పరిశ్రమ అభివృద్ధికి సదుపాయాల కల్పన, పశువుల పెంపకంపై చర్చించారు.ఉపాధిహామీ పథకంపై అవగాహన గ్రామాల అభివృద్ధిలో కీలకంగా మారిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అమలు రాబోయే కాలంలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై ప్రణాళికలు తయారు చేస్తున్నట్టు తెలియజేశారు. గ్రామసభల ద్వారా ప్రజలందరికీ ఉపాధి హామీ పథకంపై అవగాహన కల్పించి ఉపాధి హామీ పనులకు గ్రామసభల ద్వారా ఆమోదం పొందేందుకు ఒకేసారి వీటిని నిర్వహిస్తోంది. ప్రభుత్వం ఉపాధి పనులు క్రమపద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించింది. జాబ్కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంద పనిదినాలు కల్పించనున్నారు. అనంతరం ఉగాది పండుగ పురస్కరించుకుని పారిశుద్ధ్య కార్మికులందరికీ నూతన వస్త్రాలు, 500 రూపాయలు నగదు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) జీనుమణి బాబు, దేవరపల్లి మూర్తి, బచ్చల సుధీర్, చెలికాని హరిగోపాల్, దేగల సత్తిబాబు, కోడూరి రమేష్, మారిశెట్టి గంగ, బద్ది సురేష్, వార్డ్ నెంబర్లు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## టీబీ అంటే భయంవద్దు చికిత్స ముద్దు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




టీబీ (క్షయ) వ్యాధి సోకిందని భయ పడవద్దు అని, చికిత్స పొందితే పూర్తిగా నయం అవుతుందనీ రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాల వైద్యుడు అనీల్ కుమార్ అన్నారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం టీబీ డే ర్యాలీ, మానవ హారం చేసి, టీబీ ప్రార్థన చేయటం నినాదాలు చేసి, చేయి చేయి కలుపు దం టీబీ ని తరిమికోడదాం అని నినాదాలు చేశారు. రెండు వారలు మించిన దగ్గు టీబీ కావొచ్చు, టీబీ ఓడిపోతుంది దేశం గెలుస్తుంది, టీబీ అంటే భయం వద్దు చికిత్స ముద్దు, మనందరి పంతం టీబీ అంతం అని నినాదాలు చేశారు. ఈసందర్భంగా వైద్యుడు అనీల్ కుమార్ మాట్లాడుతూ క్షయవ్యాధి తీవ్రంగా ఉన్న రోగులు ఇతరులతో సంభాషించడాన్ని పరిమితం చేసుకోవాలనీ, నవ్వేటప్పుడు, తుమ్మేటప్పుడు లేదా దగ్గేటప్పుడు నోరు కప్పుకోవడం చాలా ముఖ్యంమని రోగి ఇతర వ్యక్తుల చుట్టూ ఉన్నప్పుడు ముఖ్యంగా చికిత్స యొక్క మొదటి కొన్ని వారాలలో సర్జికల్ మాస్క్ ధరించాలనీ అన్నారు. క్షయవ్యాధి నివారణ మరియు నియంత్రణకు బాసిల్లస్ కాల్మెట్-గ్వెరిన్ (బి సి జి) అనేది క్షయవ్యాధిని నిరోధించే 1921లో ప్రవేశపెట్టబడిన లైవ్ అటెన్యూయేటెడ్ మైకోబాక్టీరియం బోవిస్ వ్యాక్సిన్ అని ఇది నవజాత శిశువులకు అత్యంత సాధారణ టీకా. బి సి జి టీకా కుష్టు వ్యాధి మరియు బురులి అల్సర్ నుండి కూడా రక్షిస్తుందనీ తెలిపారు. ఈకార్యక్రమంలో స్వర్ణలత ఆయుర్వేదిక్ డాక్టర్, పీ హెచ్ ఎన్ భద్రకాళి, హెచ్ వి పున్నమ్మ, ఎం టి ఎస్ రాజేష్, ఎంఎల్హెచ్పి లు, హెచ్ ఏ లు, ఏ ఎన్ ఎం లు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు బాసటగా సీఎం రిలీఫ్ ఫండ్

**- 22 మంది లబ్ధిదారులకు రూ. 19.30 లక్షల ఆర్థిక చేయూత**

**- లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిరీష దేవి, విజయభాస్కర్.**

ప్రజాభూమి, వి.ఆర్.పురం.






సోమవారం రంపచోడవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి విడుదలైన చెక్కులను బాధితులకు ఎంఎల్ఏ శిరీష దేవి, మఠం విజయ భాస్కర్ చేతులమీదుగా అందించారు. ముఖ్యమంత్రి సహాయనిది నుంచి లబ్ది చేకూరిన లబ్దిదారులు, విఆర్ పురం లబ్దిదారులు మసకపల్లి సత్యవతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నుంచి ఈ సహాయం సత్వరంగా అందించినందుకు ఎంఎల్ఏ శిరీష దేవి కి, సిఎం చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయభాస్కర్ మాట్లాడుతూ వైద్యం నిమిత్తం అవసరార్థులకు అందించే సాయం అత్యంత విలువైనదని అన్నారు. అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గం లో ఇదివరకు ఎక్కువగా సీఎం సహాయ నిధిని పొందినట్టు లేదని అన్నారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి ఇప్పటివరకు 30 మంది లబ్ధిదారులకు 35 లక్షల రూపాయలను అందించినట్టు వెల్లడించారు. ఈరోజు రంపచోడవరం నియోజకవర్గంలో రాజవొమ్మంగి, దేవీపట్నం, రంపచోడవరం, చింతూరు, ఎటపాక, వీఆర్ పురం, కూనవరం మండలాల 22 మంది లబ్ధిదారులకు 19.30 లక్షల రూపాయలు లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగినదని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్, తెలుగుదేశం పార్టీ మండలాల అధ్యక్షులు నాయకులు పాము అర్జున్, పల్లాల వెంకటరమణారెడ్డి, కారం సురేష్ బాబు, మద్రిశెట్ల వెంకటేశ్వరరావు, గురుకు శేషు కుమార్, జర్తా వెంకటరమణారెడ్డి, పెంటపాటి అనంత మోహన్, అడబాల బాపిరాజు, నిరంజనీ దేవి, గణజాల తాతారావు, షేక్ సుభాని, బి శెట్టి అప్పాజీ, కిలారి వెంకన్న, రాంబాబు, సన్యాసి రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, అబ్బులు, మాగాపు బాబురావు, పండు, ఆదినారాయణ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ

## కృష్ణాజిల్లా ఉయ్యూరులో ఉగాది పురస్కారం అవార్డు అందుకున్న పిఠాపురం వాస్తవాలు కొండేపూడి శంకర్రావు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో శ్రీ సూర్యరాయ విద్యా గ్రంధాలయం కార్యదర్శి కొండేపూడి శంకర్రావు కి కృష్ణాజిల్లా ఉయ్యూరు సరస భారతి సాహితి సంస్థ ఆహ్వానం కృష్ణా జిల్లా ఉయ్యూరు నందు గల "సరసభారతి "సాహితీ సంస్థ నిర్వహించిన శ్రీ విశ్వావసు ఉగాది పురస్కార కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంధాలయ కార్యదర్శిగా హాజరు అయి ఉగాది పురస్కారం అందుకున్నాము. ఇలాంటి ఉగాది పురస్కారం అవార్డును అందుకున్నందుకు చాలా ఆనందంగా ఉంది. శంకర్రావు ప్రముఖులు రచయితలు దానితో పాటు గ్రంధాలయానికి సంస్థ వారి రచనలు, ఇతర రచనలు సాహితి సంస్కృతి వేతలు మధ్య పురస్కారం అందుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సరసభారతి సాహితీ సంస్థ అధ్యక్షులు శ్రీ గబ్బిట దుర్గా ప్రసాద్, శాసన మండలి మాజీ సభ్యులు రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్,రాష్ట్ర నలుమూలలనుండి విచ్చేసిన సాహితీవేత్తలు పాల్గొన్నారు.

## జ్యోతిష్య పండితుడు శేషగిరి శాస్త్రికి పురస్కారం

ప్రజా భూమి గండేపల్లి.



విశ్వ జ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ (హైద్రాబాద్ ) వారిచే జ్యోతిష్య పండితుడు దువ్వూరి శేషగిరి శాస్త్రికి పురస్కారం లభించింది. విజయవాడ .గోల్డెన్ వే హెూటల్ లో జ్యోతిషసభ లో ఉగాది పురస్కారంగా మహర్షి జ్యోతిషాలయం గండేపల్లి. దేవీ ఉపాసకులు వేదపండితులు బ్రహ్మ శ్రీ దువ్వూరి శేషగిరి శాస్త్రి సిద్ధాంతి ని .జ్యోతిర్మిత్ర బిరుదు అవార్డు ప్రధానంచేసి దుశ్శాలువాతో పండిత సభా మధ్యమున సత్కరించి సన్మానించారు. ఈ పురస్కారం లభించినందుకు గ్రామంలోని పండితులు గ్రామ పెద్దలు అభినందించారు.

## బొలిశెట్టి దుర్గకి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేయించిన ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల. సత్యప్రభ రాజా చేతుల మీదుగా కాకినాడలో లింగంపర్తి గ్రామానికి చెందిన బొలిశెట్టి. దుర్గ భర్త వెంకట రమణ కి సిఎంఆర్ఎఫ్ చెక్కు 1,92,142 రూపాయలు ఆర్థిక సాయం సోమవారం అంద చేసారు. ఇటీవల కాలంలో బొలిశెట్టి. దుర్గ ప్రమాదవశాత్తు యాక్సిడెంటుకు గురి అవ్వి బ్రెయిన్ సర్జరీ చేయించు కోవడం జరిగినది. ఈ విషయం వెంటనే శాసన సభ్యురాలు వరుపుల. సత్య ప్రభ రాజా దృష్టికి తీసుకు వెళ్ళగా వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిది (సి ఎం ఆర్ ఎఫ్ ) ద్వారా 1,92,142/- లు (ఒక లక్షా, తొంబై రెండు వేల,నూట నలభై రెండు రూపాయలు) ఆర్థిక సాయం వారి కుటుంబానికి అందించడం జరిగినది. లింగంపర్తి లో బెడ్ రెస్ట్ లో ఉన్న బొలిశెట్టి దుర్గ కి వారి ఇంటికి వెళ్ళి చెక్కు అందించడం జరిగినది. ఆమె మా కుటుంబాన్ని ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కిశాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభరాజా కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు పాలక మండలి సభ్యులు ఎస్ జి వి సుబ్బరాజు (బ్యాంక్ రాజు) లింగంపర్తి సొసైటీ మాజీ అధ్యక్షులు చిక్కాల లక్ష్మణరావు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వివిధ ఆస్పత్రిలో వైద్య చికిత్స పొందిన ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన 28 మంది బాధితులకు 30 లక్షల చెక్కులు పంపిణీ. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

జిల్లాలో వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన 28 మంది బాధితులకు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ 30 లక్షల రూపాయలు విలువ చేసే చెక్కులు చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలవారు ఎమ్మెల్యే సత్య ప్రభకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 30 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యేలా చేసి ఇన్ని పేద కుటుంబాలకు ఆసరాగా నిలిచిన ఎమ్మెల్యే సత్య ప్రభ కృషిని మరువలేమన్నారు. చెక్కులను లబ్ధిదారులకు , వారి కుటుంబాలకు అందజేసిన ఎమ్మెల్యే సత్య ప్రభ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం వంటిది అన్నారు. ఇప్పటివరకు వందమందికి పైగా బాధిత కుటుంబాలకు దాదాపు కోటి రూపాయల విలువైన నిధులను మంజూరు చేయించడం జరిగిందని, ఈరోజు మరో 30 లక్షల రూపాయల చెక్కులను పేదలకు అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ శ్రేణులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా స్థానిక సిహెహెచెసి నందు సోమవారం నందు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శైలజ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి దినోత్సవం గణముగా జరిపి యున్నారు. క్షయ వ్యాధి గ్రస్తుల పట్ల ఉదసీనతగా ఉండాలని మరియు వ్యాధి యొక్క లక్షణంలు మరియు నివారణ గురించి తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేసి యున్నారు. ఈ కార్యక్రమం లో బొదిరెడ్డి గోపి ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ వాగు రాజేష్, క్షయ వ్యాధి సూపఅర్ వ్యిట్కసర్ అనిల్ కుమార్, మూడి నరసయ్య జొన్నాడ వీరబాబు, కొనాల వెంకట రమణ , మరియు ఆసుపత్రి ఫీల్డ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ఐదో సచివాలయంలో పి ఫోర్ పథకం సంబంధించి పోస్టులను విడుదల చేస్తున్న కౌన్సిలర్ అల్లవరం నగేష్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం పట్నంలో ప్రభుత్వ, దాతలు, ప్రజలు సహకారంతో( పి ఫోర్) పథకం సంబంధించి 5వ సచివాలయంలో పదో వార్డు కౌన్సిలర్ అల్లవరపు నగేష్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ అల్లవరపు నగేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రం మరియు ప్రజలు జీవితాలు అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతో వినూత్న కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు, అమరావతి, పోలవరంతో పాటు రాష్ట్రంలో ప్రజలు అందరూ వాళ్ళ కాళు పైన వాళ్ళే నిలుచునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అందులో భాగంగా ఈ పి ఫోర్ పథకం ఇందులో పేదలకు ప్రభుత్వం, దాతలు మరియు ప్రజలు సహకారంతో పేదలను పెద్దలుగా చేయాలేనే ప్రభుత్వ ఉద్దేశం అందుకే అవకాశం వున్న ప్రతీ వారు ఈ పి ఫోర్ పథకంలో చేరాలని తెలియచేశారు. కొత్త పింఛన్లు కోసం ప్రజలు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇస్తూ కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమానికి కట్టుబడి వుంది త్వరలోనే కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు మరియు ఇళ్ల స్థలాలు అరుహులైన ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ గంగాధర్,వెల్ఫేర్ సెక్రటరీ వరలక్ష్మి, ఎడ్యుకేషన్ సెక్రటరీ వెంకటలక్ష్మి, హెల్త్ సెక్రటరీ భవానీ, ప్లానింగ్ సెక్రటరీ మేరీ, అమునిటీ సెక్రటరీ సోనీ మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు

## యు. కొత్తపల్లి కొమరగిరి చెరువులను పరిశీలించిన వర్మ

### -పేదలకు ఇచ్చిన హామీని గవర్నమెంట్ నిర్వహిస్తున్న వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ యు. కొత్తపల్లి మండలం కొమరగిరి లో ఉన్న చెరువులను సోమవారం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ పరిశీలించి అక్కడ ఉన్న పేదలతో మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో ఉప్పాడ మీటింగులో కొణిదెల పవన్ కళ్యాణ్ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ కూడా కొత్తపల్లి మండలంలో అందరికీ కూడా ఇళ్ల స్థలాలు ఇస్తామని, ముఖ్యంగా మత్స్యకారులు కూడా ఇళ్ల స్థలాలు ఇస్తామని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా వర్మ గ్రామాల్లో తిరిగినప్పుడు కూడా మహిళలందరూ అడిగితే వారందరికీ కూడా ఎట్టి పరిస్థితుల్లోనే మీ అందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తాం, ఇంటికి లోన్లు ఇచ్చి నిర్మాణం చేయిపిస్తామని మేము చెప్పడం జరిగింది. వైసీపీ పాలనలో జగనన్న లేఔట్ లో 300 ఎకరాలు మట్టి నింపుతున్నామని చెప్పి, ఎక్కడ కూడా ఇళ్ల స్థలాలు మట్టి ఫిల్ చేయకుండా, భూములు కొనుగోలులో 40 కోట్ల అవినీతి, మట్టి తవ్వకాల్లో నరేగాలో బిల్లులు పెట్టి సుమారుగా 50 కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారు. ఈ మట్టి తవ్వకాలే, జగనన్న లేఔట్లు పేర్లు చెప్పి బయటికి అమ్మేశారు. తాడిచెట్టు లోతులో చెరువులు తవ్వేసి ఈ జగనన్న లే ఓట్లు పూడుస్తున్నామని చెప్పి ఆ లేబుల్ తో బయటకి అమ్మారు. ఇప్పటికీ జగన్ లే అవుట్లు ఏడుస్తూనే ఉన్నాయి, మట్టి ఫీలింగ్ లేక అటు పిఠాపురంలో గాని, ఇటు ఆనంద నగరంలోగాని...2018లోఅప్పటిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మత్స్యకారుల కోసం, కొమరగిరి పంచాయతీ కోసం ఎస్సీ జడ్ లో 100 ఎకరాలు ల్యాండ్ డి నోటిఫికేషన్ చేయాలని చెప్పి అప్పుడు కేంద్ర ప్రభుత్వానికి అప్పీలు పెట్టడం జరిగింది. తదుపరి తెలుగుదేశం ప్రభుత్వం ఓడి పోవడం వైసీపీ ప్రభుత్వం రావడం జరిగింది. ఇదే భూమిని మరియు ఆనంద నగరంలో ఉన్న భూమిని 72 ఎకరాలు రెండు కలిపి సుమారు 172ఎకరాలు కాకినాడ ఎమ్మెల్యేకి అప్పటి నాయకులు దారాదత్తంచేయడం జరిగింది. పిఠాపురం నియోజవర్గంలో కొమరగిరి పవర్ ప్లాంట్ దగ్గర 100 ఎకరాలు, ఆనంద నగరం లేఔట్ 72 ఎకరాలు, పిఠాపురం టౌన్ లేఅవుట్ 60 ఎకరాలు, గొల్లప్రోలు లే అవుట్ 40 ఎకరాలు, చెందుర్తి లే-అవుట్ 11 ఎకరాలు ఇంకో 3 ఎకరాలు వివిధ గ్రామాల్లో నివసించే వారికి ఎవరికీ పొంతన లేకుండా, గ్రామాలకు సంబంధం లేకుండా ఎక్కడో దూరంగా , కమిషన్లు వచ్చిన భూముల తీసుకుని ప్రజలను ఇబ్బంది పెట్టి, తీసుకోవడం జరిగింది. కొమరగిరి లే అవుట్ లో మిగిలిన ఇళ్ల స్థలాలు కొమరగిరి గ్రామం మరియు మత్స్యకారుల గ్రామానికి ఇవ్వాలని చెప్పి కొణిదెల పవన్ కళ్యాణ్ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ ఎన్ వర్మ కూడా ఉప్పాడలో సభలో మాట ఇవ్వడం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లోనే అందులో మిగిలిన స్థలాలన్నీ కూడా కొమరగిరికి, ఉప్పాడ, అమీనాబాద్, మూలపేట మత్స్య కారులకి ఇవ్వడం జరుగుతుందని చెప్పి తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో అనిశెట్టి సత్యానంద రెడ్డి, కరారి రాజబాబు, మాజీ జడ్పిటిసిరాజేష్, రాయుడు శ్రీరాములు, గోర్స సర్పంచ్ రొంగల వీరబాబు, మాజీ ఎంపీటీసీ సన్నీబాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం: దాదాపు రూ.5,400 కోట్లతో 2025-26 బడ్జెట్

### హాజరైన టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు, బోర్డు సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, బోర్డు మెంబర్లు టీటీడీ అధికారులు

ప్రజా భూమి జగ్గంపేట



టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం సోమవారం తిరుమలలో జరిగింది. తిరుమలలోని అన్నమయ్య భవనంలో బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో టీటీడీ బోర్డు సభ్యులు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా 2025-26 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. గతేడాది రూ. 5,141.74 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన టీటీడీ ఈ ఏడాదికి దాదాపు రూ.5,400 కోట్లతో పెట్టింది. ఇప్పటికే సిద్ధం చేసిన 30కి పైగా అజెండా అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలపై సమీక్షించడంతో పాటు ముడిసరుకుల కొనుగోళ్లు, ఇంజనీరింగ్ పనులకు నిధుల కేటాయింపులపైనా సమావేశంలో తీర్మానాలు చేశారు. తిరుపతి గంగమ్మ జాతర ఘనంగా నిర్వహించేందుకు టిటిడి ఏర్పాట్లు చేస్తుంది. సీఎం సూచన మేరకు గ్రామీణ ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం కోసం నూతన ట్రస్టు ఏర్పాటుపై నిర్ణయం తీసుకోనున్నారు. ప్రైవేటు బ్యాంకుల్లోని టీటీడీ డిపాజిట్లను జాతీయ బ్యాంకుల్లో డిపాజిట్ చేసేందుకు నిపుణుల కమిటీ సిఫారసులపైనా చర్చించారు. ఇక వేసవి సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపైనా చర్చించారు. అలిపిరిలో కొండలను అనుకుని ప్రైవేటు నిర్మాణాలు లేకుండా టెంపుల్ కారిడార్‌గా చేసే అంశంపైనా నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఈవో శ్యామల రావు, జేఈవో, టిటిడి పాలక మండలి సభ్యులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

## వంతాడ గ్రామ గిరిజనుల సాగులో ఉన్న కొండపోడు భూములకు పట్టాలు ఇవ్వండి

### వంతాడ గ్రామానికి తారు రోడ్డు వేయండి మహా ప్రభో... సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్....

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ / పెద్దపురం




కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం గేటు వద్ద సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో 100 మంది వంతాడ గ్రామ గిరిజనులు తమ సాగులో ఉన్న కొండపోడు భూములకు పట్టాల మంజూరు చేయాలని, తమ గ్రామానికి తారు రోడ్డు వేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించి పెద్దాపురం ఆర్ డి ఓ కి కాకినాడ జిల్లా కలెక్టర్ కి సోమవారం ప్రజా పరిష్కార వేదిక లో వినతి పత్రాలను ఇచ్చినట్లు ఆ గ్రామ గిరిజన ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా సి పి ఐ ఎం ఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరావు, వంతాడ గ్రామ గిరిజనులు మాట్లాడుతూ ప్రత్తిపాడు మండలం ఈ. గోకవరం పంచాయతీ వంతాడ గ్రామంలో ఆదివాసి గిరిజన కొండదొర కులము నకు చెందిన 83 కుటుంబాలు ఏలేశ్వరం అటవీ శాఖ లింగంపర్తి సెక్షన్ లింగంపర్తి బీటు. కంపార్ట్మెంట్ నెంబర్ 589 లోఒక్కొక్క గిరిజన కుటుంబం 2 లేక 3 ఎకరాలు వంతున జీడి మామిడి తోటలు వేసుకుని గత 40 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ దానినే ఆధారం చేసుకొని జీవిస్తున్నారు. ఈ క్రమంలోవారికి గ్రామంలో అభివృద్ధి పనులు గాని జాతి ఉపాధి హామీ పనులు గాని ఏటువంటి ప్రభుత్వ పథకాలు అధికారులు కల్పించటం లేదని వారు గోడు వెళ్ళగక్కారు. తాము పూర్వం నుండి ఎత్తైన నాగులకొండ పర్వతం మీదనే జీవనం సాగిస్తూ ఉంటామన్నారు. మా గ్రామ జనాభా 500 మంది వరకు ఉంటామన్నారు. 150 మంది గిరిజన షెడ్యూల్ తెగకు చెందిన కొండ దొర కులమునకు చెందిన వారమే అక్కడ జీవిస్తున్నామన్నారు వంతాడ గ్రామంలో కోట్లాది వేలరూపాయల ఖనిజా సంపదని దళారులు మా వద్ద నుంచి అక్రమంగాదోసుకుపోతున్నారని తెలిపారు. మా బతుకుల మాత్రం అడవిలో ఎండిన పుల్లలు కాల్చుకుని అమ్ముకోవడం తప్ప మరో మార్గం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. కొంతమంది రాజకీయ పెద్దలు మా సాగులో ఉన్న కొండ పోడు భూములకు పట్టాలు మంజూరు కానివ్వకుండా ప్రభుత్వ అధికారులకు అడ్డుపడుతున్నారని మా గిరిజనుల హక్కులను అణిచి వేస్తూ నేటికీ కూడా వంతాడ గ్రామ గిరిజనులకు ప్రభుత్వ కల్పించే హక్కులు లేకుండా చేశారని వారు ఆరోపించారు. మా వంతాడ గ్రామంలో నీటి సదుపాయం లేదని వైద్య సహాయం కొరకు ఎటువంటి ఆసుపత్రి లేదన్నారు. కొండ నుంచి క్రిందికి రావడానికి అనగా ఏలేశ్వరంకు వెళ్ళుటకు కొండ తిమ్మాపురం వరకు గతం లోవేసిన తారు రోడ్డు మంజూరు అయినప్పటికీ రోడ్డు పూర్తి అవకుండా అధికారులు రాజకీయ నాయకులు బిల్లులు చేసుకుని ఆ సొమ్మును మింగేశారని తెలిపారు. తారు రోడ్డు మాత్రం వెయ్యలేదని సాధారణరోడ్డు పై వేసిన కంకర రాళ్ల పైకి వచ్చి అనేక ఇబ్బందులతో ప్రమాదం భారిన పైడి మా గిరిజనులు ఆ కొండలు దిగుతున్నారని తెలిపారు. కాబట్టి గిరిజనుల సాగులో ఉన్న కొండ పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని, తమ గ్రామానికి తారు రోడ్డు వేయాలని కోరుతూ వంతాడ గ్రామ గిరిజనులు మండల తాసిల్దార్ ప్రత్తిపాడు వారికి వినతిపత్రం ఇచ్చమన్నారు. అలాగే పెద్దాపురం ఆర్ డి వో కి కాకినాడ జిల్లా కలెక్టర్ కి తమ డిమాండ్లను తీర్చావలసినది గా కోరుతూ వినతి పత్రలు సోమవారం ప్రజా పరిష్కార వేదికలలో ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజేషన్ కమిటీరాష్ట్ర కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొనగా ఉల్లి తాతారావు కూడే రాఘవ మాతే దుర్గ బాబు ఉల్లి లవకుశల మాతే లోవరాజు ఈరట చంటిబాబు మాతే లవకుశల కూడే రెడ్డి బాబు కూడే లోవరాజు ఉల్లిలక్ష్మి. కోటిపల్లి కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాల నిర్వహణ పై చర్యలు తీసుకోవాలి

### జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడిశెట్టి వీరబాబు పార్లీమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏనుగుపల్లి కృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా పరిధిలో మద్యం దుకాణాలు ప్రజా నివాసాలకు, ప్రభుత్వ పాఠశాలలకు, ప్రముఖ దేవాలయాలకు, ప్రభుత్వ ఆసుపత్రులకు దగ్గరగా స్టేట్ హైవే ఆనుకొని మద్యం షాపులు అమ్మకాలు నిర్వహిస్తున్నారని, వాటిని వెంటనే ఆ ప్రాంతాల నుండి తొలగించాలని కోరుతూ జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ దాడిశెట్టి వీరబాబు సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా జాయిట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఎక్సైజ్ సూపరిటెండెంట్ కృష్ణ కుమారికు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాడిశెట్టి వీరబాబు మాట్లాడుతూ తమ ఫిర్యాదు మేరకు అక్రమ దుకాణాలపై చర్యలు తీసుకోకుంటే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ను ఆశ్రయిస్తామని వీరబాబు హెచ్చరించారు. 2024 వ సంవత్సరం సెప్టెంబర్ 30 తేది న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో జీవో నంబర్ 210ను ఉల్లంఘిస్తూ జిల్లాలో సామర్లకోట, పెద్దాపురం, జగ్గంపేట, గోకవరంలో రాష్ట్ర ప్రధాన రహదారి 164కు ఆనుకొని మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాలను ప్రభుత్వ కార్యాలయాలకు, దేవాలయాలకు చర్చి, మసీదు వంటి ప్రార్థన స్థలాలకు దూరంగా ఉండాలన్న కనీస నియమాలను పాటించడంలేదన్నారు. ప్రత్తిపాడు. ఏలేశ్వరం ఇదే పరిస్థితి ఉందన్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందచి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు హరీష్‌రావు, పాలూరి గణేష్ పాల్గొన్నారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## కలెక్టర్ గారూ త్రాగేందుకు నీరివ్వండి మహిళల అక్రందన

ప్రజాభూమి అమలాపురం



అంబెద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మహిళలు త్రాగు నీటి కోసం సోమవారం ధర్నా చేపట్టారు. ఎన్నోఏళు గామంచినీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నప్పటికి అధికారులు పట్టించుకో కుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తు అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి గ్రామానికి చెందిన పరపేట గ్రామస్తులు స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. వన్నె చింతలపూడి గ్రామంలో ఒక వాటర్ ట్యాంక్ నుండి ఎక్కువ జనాభా ఉన్న 5 పేటలకు నీళ్లు ఇవ్వడం తో పరపేట ప్రజలకు నీళ్లు అందే పరిస్థితిలేదని వారు ఆరోపించారు. మంచినీళ్లు కోసం రెండు కిలోమీటర్లు దూరం వెళ్లి తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని వారి బాధను వ్యక్తంచేసారు. గత సంవత్సరం పరపేట లో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి వాటర్ ట్యాంక్పనులు వేగవంతంగా జరిగాయనిచివరిదశలో ట్యాంక్ పూర్తి అయిన సరే ప్రారంభోత్సవానికి నోచుకోని పరిస్థితి ఏర్పడిందని మహిళలువాపోయారు. మంచినీటి కష్టాలు కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు వివరించారు. ఇప్పటికైనా అధికారులు దయతలచి వాటర్ ట్యాంక్ ప్రారంభం చేయాలని వేసకాలం ప్రారంభం అవ్వడంతో మంచినీటి కష్టాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున గ్రామములో ఉన్న మహిళలంతా నూతన వాటర్ ట్యాంకు దగ్గర ఆందోళన చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరమట దుర్గా భవాని,సీత మహాలక్ష్మి విజయలక్ష్మి,కృష్ణ వేణి, వెర్రమ్మ, చింతలమ్మా, సుందరి వేణి,చీకురుమెల్లి శ్రీదేవి,సకిలే అరుణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ విధ్యుత్ వసూళ్లను వెంటనే ఆపాలిఆక్వా రైతులు డిమాండ్

ప్రజాభూమి అమలాపురం



ప్రభుత్వం అక్రమ విధ్యుత్ వసూళ్ళు వెంటనే ఆపాలని ఆక్వా రైతులు డిమాండ్ చేసారు. సోమవారం అమలాపురం క్షత్రియ కళ్యాణమండపంలో సమావేశమయ్యారు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లవరం మండల టిడిపి అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబు రాజు నాయకత్వంలో ప్రభుత్వం నాణ్యమైన విధ్యుత్ అందించాలని రొయ్యలకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేసారు. రొయ్యల మేతకు వాడే ముడుసరుకుల ధరలు తగ్గినప్పటికి రొయ్యల మేతల ధరలు తగ్గించలేదని విమర్శించారు. తక్కువ విధ్యుత్ లోడువల్ల ఆక్వారంగం నష్టాలకు విధ్యుత్ శాఖ కారణమని వారు ఆరోపించారు. కళ్యాణ మండపంనుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలి నిర్వహించారు. కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కు వినతి పత్రం అంద జేసారు. ఈ కార్యక్రమంలో యాళ్ల వెంకటానందం చవటపల్లి నాగభూషణం వేగిరాజు వెంకట రుద్ర రాజు రుద్ర రాజు నాని రాజు చవటపల్లి శ్రీను గుమ్మళ్ల సురేష్ సత్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అలయన్స్ మల్టిపుల్ కౌన్సిల్ అవార్డు అందుకున్న డాక్టర్ చప్పిడి .

ప్రజాభూమి, రామచంద్రపురం.




డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అలయన్స్ మల్టిపుల్ కౌన్సిల్ అవార్డుని అందుకున్నారు. ఈమేరకుఅలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ దక్షిణ భారత కౌన్సిల్ సమావేశం మరియు అవార్డ్స్ ఫంక్షన్ చెన్నై సవేరా హోటల్ లో జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ చప్పిడి చేసిన సేవలకు గుర్తింపుగా దక్షిణ భారత కౌన్సిల్ చైర్మన్ రాజేంద్రన్ చేతుల మీదుగ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావుకు ప్రశంసా పత్రం తోపాటు అవార్డును తీసుకున్నారు .ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ చెప్పిడి వెంకటేశ్వరరావును పూర్వ అంతర్జాతీయ అధ్యక్షులు తిరుపతి రాజు కోడూరు రంగారావు, మాటూరు శిరీష ,అలయన్స్ డైరెక్టర్స్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన అదనపు జిల్లా జడ్జి

ప్రజాభూమి, రామచంద్రపురం.



స్థానిక కోర్టుల ప్రాంగణంలో ఆవరణలో సోమవారం 13వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి ఎం శంకర్రావు చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవిఎండలు తీవ్రమవు తున్న తరుణంలో ఈ చలివేంద్రం ప్రజలందరికీ ఎంతగానో ఉపయోగపడు తుందని ఆయన తెలిపారు. జిల్లా కోర్టు తో పాటు సీనియర్,జూనియర్, మేజిస్ట్రేట్ కోర్టులు, తహశీల్దార్ కార్యాలయం, ఎస్.టి.ఒ. ఆఫీసు, పోలీసు స్టేషన్ వంటి కార్యాలయాలకు వచ్చే వారందరి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం స్థానిక బార్ అసోసియేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసామన్నారు. తొలిరోజు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులు, సుమారు 500 ల మందికి న్యాయమూర్తులు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేశ్వరరావు జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి. నాగేశ్వరరావు నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ సాయిప్రసాద్ వాడ్రేవు, సంయుక్త కార్యదర్శి చిన్నం వీర్రెడ్డి, జూనియర్ల ప్రతినిధి పిల్లా ప్రుధ్వీ, సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు..

## పరీక్ష కేంద్రాల్లో వీసీ ఆకస్మిక తనిఖీలు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ అనుబంధ కళాశాలలో సోమవారం నుండి డిగ్రీ, బీఈడీ, లా పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ రాజమహేంద్రవరంలోని పరీక్ష కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రాజమహేంద్రవరంలోని ఏ.కె.సి. డిగ్రీ కాలేజ్, ఆదిత్య డిగ్రీ కాలేజ్, రాజీవ్ గాంధీ డిగ్రీ కాలేజ్ లోని పరీక్ష కేంద్రాలను వీసీ పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో నియమ నిబంధనలు పాటిస్తూ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని సూచించామని, కళాశాలల యాజమాన్యాలు ఆ దిశగా దృష్టి సారించాలని తెలిపారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల్లలో డిగ్రీ 4,6 సెమిస్టర్స్ పరీక్షలు సోమవారం నుండి ప్రారంభం అయ్యాయని అన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాలోని 109 కేంద్రాల్లో సుమారు 22 వేల మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తారన్నారు. అలాగే బీఈడీ బీపీఈడీ డీపీఈడీ 1 సెమిస్టర్ పరీక్షల నిమిత్తం 20 కేంద్రాల్లో రెండు వేల ఐదు వందల మంది, లా 8,10 సెమిస్టర్ పరీక్షలకు 3 కేంద్రాల్లో ఐదు వందల మంది పరీక్షలకు హాజరవుతున్నారని చెప్పారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లను కళాశాలల నిర్వాహకులు పర్యవేక్షించాలని తెలియజేశారు. వేసవి కాలంలో విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉంచాలని, కరెంట్ సమస్యలు లేకుండా, శుభ్రమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని తెలియజేశారు. పరీక్షా కేంద్రాల్లో నియమ నిబంధనలు పాటిస్తూ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షలు నిర్వహించాలని, ఏదైనా సమస్య తలెత్తితే సంబంధిత పరీక్షా కేంద్రం పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అందరూ అప్రమత్తంగా ఉంటూ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పని చేయాలన్నారు.

## అర్జీల పరిష్కారంలో నాణ్యతకు పెద్ద పీటబీ కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి, అమలాపురం



అర్జీదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని సకాలంలో నాణ్యతతో తగు పరిష్కార మార్గాలు చూపాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యలయం నందు నిర్వహిం చిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక మీ కోసం కార్యక్ర మంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ నిశాంతి డిఆర్ఓ రాజకుమారి జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి మధుసూదన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ మూర్తి లు అర్జీదా రుల నుండి సుమారుగా 335 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యం త ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి వివిధ స్థాయిలలో పర్యవేక్షిస్తోందని ఆ దిశగా నూటికి నూరు శాతం నాణ్యమైన పరిష్కార మార్గాలు చూపుతూ వ్యవస్థ పనితీరు పట్ల అర్జీదా రులలో నమ్మకాన్ని పెంపొందించాలన్నారు ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో అర్జీదారునితో క్షుణ్ణంగా విచారించి తదుపరి తగు పరిష్కార మార్గాలు సకా లంలో చూపాలని సూచిం చారు. గడువు దాటిన అర్జీలు లేకుండా అప్ర మత్తంగా అర్జీలను ఎవరి స్థాయిలో వారు పరి ష్కారానికి చర్యలు గైకొనాలని ఆదేశించారు .అర్జీల పరిష్కారంలో నాణ్యతకు పెద్దపీట వేస్తూ అదే అంశంపై మరల ఫిర్యాదు నమోదు కాకుండా మెలకువలు పాటించాలన్నారు. దివ్యాంగుల వద్దకు స్వయంగా వెళ్లి వారి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ వెంకటేశ్వర్లు ఆర్డబ్ల్యూఎస్ ఎస్. ఇ కృష్ణారెడ్డి పంచాయతీ రాజ్ ఎస్. ఇ రామకృ ష్ణారెడ్డి, డి సి హెచ్ ఎస్ కార్తీక్, డి ఎం అండ్ హెచ్ ఓ, దుర్గారా వు దొర, మత్స్యశాఖ జేడీ ఎన్ శ్రీనివాసరావు, డిఐపి ఆర్ఓ కె లక్ష్మీనారాయణ, ట్రాన్స్కో ఎస్ ఇ ఎస్ రాజబాబు వివిధ శాఖల కు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సహాయ పర్యావరణ ఇంజనీర్లుపోస్టులకొరకు భర్తీ రాత పరీక్ష

ప్రజాభూమి, అమలాపురం



ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు ఈనెల 25వ తేదీ మంగళవారం సహాయ పర్యావరణ ఇంజనీర్లు పోస్టుల భర్తీకి కంప్యూటర్ బేస్డ్ రాత పరీక్షను నిర్వహించను న్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి బిఎల్ఎన్ రాజకుమారి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు రాత పరీక్ష నిర్వహణ కొరకు సన్నద్ధత ఏర్పాట్లపై అధికారులతో సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు సహాయ లైబ్రేరియన్ పోస్టులు సహాయ పర్యావరణ ఇంజనీర్లు, ఎనలిస్ట్ గ్రేడ్ -2 పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పోస్టుల కొరకు దరఖాస్తులు ఆహ్వా నించారన్నారు. అంబెద్కర్ కోనసీమ జిల్లా నుండి కేవలం సహాయ పర్యావ రణ ఇంజనీర్లు పోస్టులు కొరకు మాత్రమే 340 మంది దరఖాస్తు చేసుకు న్నట్లు తెలిపారు జిల్లా లో కేవలం సహాయ పర్యా వరణ ఇంజనీర్ పోస్టుల కొరకు 340 మంది అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించి ఉండగా వీరి యొక్క కంప్యూటర్ బేస్డ్ రాత పరీక్ష నిర్వహణ కొరకు రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మిగిలిన అసిస్టెంట్ లైబ్రేరియన్, ఎనలిస్ట్ గ్రేడ్ 2 పొల్యూ షన్ కంట్రోల్ బోర్డ్ కేటగిరీలలో అభ్య ర్థులు ఎవరు దర ఖాస్తు చేసి ఉండలేదని ఆమె స్పష్టం చేశారు కాట్రేన కోన మండలం చెయ్యేరు గ్రామంలో ఉన్న శ్రీనివాసా ఇన్స్టి ట్యూట్ ఆఫ్ ఇంజ నీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజిలో 165 మంది అభ్యర్థులు రాత పరీక్ష రాసేందుకు ఏర్పాటు చేసినట్లు తెలి పారు రెండో పరీక్ష కేంద్రంగా బోనం వెంకటాచలమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ భట్లపాలెం నందు 175 మంది అభ్యర్థులు కంప్యూటర్ బేస్డ్ రాత పరీక్ష రాసేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 25వ తేదీ ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష సమయంగా నిర్ధారిం చారన్నారు. సమన్వయ అధికారులుగా జీవి ఎస్ ఎస్ సుబ్రహ్మణ్యం ఎం బి ఆలీ ఉప తాసిల్దార్లను నియమించడం జరిగిం దన్నారు. పోలీస్ శాఖ వారు రెండు పరీక్షా కేంద్రాల వద్ద శాంతి భద్రతల పర్యవేక్షణ పరీక్షా కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో జిరాక్స్ షాపులను మూసి వేయిం చాలని ఆదేశించారు మున్సిపల్ కమిషనర్ వారు బి వి సి కళాశాల వద్ద పారిశుధ్యం త్రాగు నీటి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు రెవెన్యూ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంచాలన్నారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్షన్ అధికారి కె భాస్క రరావు డిఎంహెచ్వో డాక్టర్ ఎం దుర్గారావు దొర, మున్సిపల్ కమిషనర్ కే వి వి ఆర్ రాజు, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నామవానిపాలెంలో 20 లక్షలు జలజీవన్ నిధులు వెనక్కి..!

**సర్పంచ్ భూపతి రాజు వెంకట సూర్యనారాయణ రాజు.**
**సాగునీరు త్రాగునీరు ఇవ్వండి మహాప్రభో.**
**సభా మర్యాద కాపాడాకపోతే ఎలా :ఎంపీడీవో.**

ప్రజాభూమి,కాజులూరు.



తమ గ్రామానికి మంజూరైన జలజీవన్ నిధులు పనులు సకాలంలో చేయక పోవడంతో సుమారు 20 లక్షల రూపాయలు వెనక్కి వెళ్ళి పోయాయని నామవానిపాలెం సర్పంచ్ భూపతిరాజు వెంకట సూర్యనారాయణ రాజు పేర్కొన్నారు. ఈ మేరకు కాజులూరు మండల సర్వసభ్య సాధారణ సమావేశం ఎంపీడీవో ఆధ్వర్యంలో ఎంపీపీ మాత భారతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హాజరైన పలువురు ప్రజాప్రతినిధులు తమ తమ గ్రామాల్లో ప్రజా సమస్యలు తెలుపుతూ అధికారులపై గళం విప్పారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన నామవానిపాలెం గ్రామ సర్పంచ్ భూపతిరాజు వెంకట సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ తమ గ్రామానికి 38 లక్షల రూపాయలు జలజీవన్ నిధులు మంజూరయ్యాయని పనులు సకాలంలో చేయకపోవ డంతో 20,లక్షల రూపాయలు నిధులు వెనక్కి వెళ్లిపోయా యని సభా దృష్టికి తీసుకువచ్చారు. దీంతో గ్రామంలో వేసవి దృశ్య నీటి ఎద్దడి తప్పదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. తమ గ్రామానికి త్రాగునీరు సమస్య ఒక శాపంలా ఉందని ఈ వేసవిలో త్రాగునీరు సమస్య జలజీవన్ మిషన్ నిదులు ద్వారా పరిష్కారం అవుతాదన్న ఆశ అందని ద్రాక్షగా మిగలనుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సమావేశంలో సాగునీరు త్రాగునీరు సకాలంలో అందించాలని పలువురు ప్రజాప్రతినిధులు సభలో అధికారులను కోరారుతూ గళం విప్పారు. రైతాంగానికి సాగునీరు విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని , పొట్ట దశలో పుష్కలంగా నీరు ఉండవలసిన సమయానికి ఎక్కడికక్కడ పొలాలు నెరలు తీసి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే త్రాగునీరు విషయంలో కూడా పలుచోట్ల అంది అందని పరిస్థితి ఏర్పడుతుందని, జగన్నాథగిరి గ్రామంలో అయితే త్రాగునీరు కొరత ఎక్కువగా ఉందని ఎంపీటీసీ సభ్యురాలు కోప్పన లక్ష్మీ సభదృష్టికి తీసుకువచ్చారు. ఇక్కడ కూడా గ్రామాల్లో కుళాయిలు వేయించాలని కోరారు.అదేవిధంగా మండల పరిధిలో పలుచోట్ల గ్రామాల్లో గతంలో వేసిన ఎలక్ట్రికల్ స్తంభాలు శిథిలావస్థకు చేరుకున్నాయని ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితిలో ఉన్నామని వెంటనే ఆస్తంభాల స్థానంలో కొత్త స్తంభాల మార్చాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరారు.సభలో పలువురు ఎంపీటీసీలు సర్పంచులు ప్రజా సమస్యలపై అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నామవాని పాలెం విషయంలో ప్రస్తుతానికి ప్రత్యామ్నాయ మార్గంగా అందుబాటులో ఉన్న నిధులు వినియోగించుకోవాలని, సరిపోను పక్షంలో మండల పరిషత్ నుంచి ఏర్పాటు చేయనున్నట్లు హామి ఇచ్చారు. అలాగే త్రాగునీరు విషయంలో ఎక్కడా రాజీ పడొద్దు అని మోటార్లు ఎక్కడుంటే అక్కడ పంచాయతీ, ఆర్డబ్ల్యూ ఎస్ అధికారులు సంయుక్తంగా కలిసితొలగించాలని ,ఎక్కడైనా అధికారులు మాట వినకపోతే కేసులు పెట్టడానికైనా సిద్ధంగా కావాలని ఆయన ఆదేశించారు . కాజులూరు తాసిల్దార్ ఠాగూర్ మాట్లాడుతూ ప్రజలు రెవిన్యూ కి సంబంధించి ఫిర్యాదులు ఏమైనా ఉంటే సమీప సచివా లయంలో దరఖాస్తు చేసుకోవచ్చని సచివాలయంలో సుమారు 500 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని సూచించారు. ప్రతి విషయానికి అధికారుల చుట్టూ తిరగాల్సి పనిలేదని ఆయన అన్నారు.ప్రతి సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమంలో నేరుగా కాజులూరు తాసిల్దార్ కార్యాలయానికి ఫిర్యాదు చేసుకోవచ్చని అలాచేస్తే అదికారులే మీవద్దకు వస్తారని తాహశిల్దార్ తెలిపారు.

**సభ మర్యాద కాపాడకపోతే ఎలా: ఎంపీడీవో.**

సమావేశపు హాల్లో పలువురు సెల్ ఫోన్లుతో సంబాషిం చడంపై ఎంపీడీవో జె.రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభా మర్యాదను కాపాడవలసిన మీరే ఇలా చేయడం సబబు కాదని ఎవరైనా మాట్లాడదల్చుకుంటే బయటకు వెళ్లిపోవాలని హూకూంజారీచేసారు .గ్రామాల్లో సమ స్యలుపై ఒకరి తర్వాత ఒకరు మాట్లాడాలని అందరూ ఒకేసారి మూకుమ్మడిగా మాట్లాడ వద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మండల స్థాయి ప్రజా ప్రతినిధులు ,అధికారులు హాజరయ్యారు.

## సమన్వయంతో సాగునీటి ఎద్దడి లేకుండా చూడండి: కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.

ప్రజాభూమి, రామచంద్రపురం.





నియోజకవర్గంలో సాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు డిస్ట్రిబ్యూటరీ కమిటీలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శు భాష్ పిలుపు నిచ్చారు ఈమేరకు సోమవారం రామచంద్రపురం పట్టణంలో లయన్స్ క్లబ్ కళ్యాణ మండపం నందు ఇరిగేషన్, డ్రైన్స్ అధికారులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, రైతులతో మంత్రి సమావేశమై రామచంద్రపురం నియోజకవర్గంలో సాగునీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం పంట పొలాలు ఈనిక దశలో ఉన్నాయని సాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఏ ఒక్క ఎకరం కూడా ఎండడానికి వీలు లేదన్నారు. గతంలో డ్రైనేజీలు, కాలువలను పట్టించుకోకపోవడంతో గుర్రపు డెక్క,పూడికతో నిండి అధ్వానంగా తయారయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక డ్రైనేజీలు కాలువలను బాగు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. అధికారులు కూడా గతంతో పోలిస్తే ఇప్పుడు మెరుగ్గా పనిచేస్తున్నారని ఈసందర్భంగా మంత్రి కితాబు ఇచ్చారు. రైతు 10 వేళ్ళు మట్టిలో పెడితేనే మన 5 వేళ్ళు నోట్లోకి వెళ్తాయని గుర్తు చేశారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీలు అధికారులకి రైతులకి మధ్య వారధిలా పని చేయాలన్నారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీలు క్షేత్రస్థాయిలో ఎక్కడ నీరందడం లేదో గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాగునీటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల నుంచి గతంలో ఉన్న సమస్యలను అధిగమించి అందరూ కష్టపడి పని చేస్తున్నారన్నారు. ఎక్కడో కొన్నిచోట్ల శివారు భూములకు నీరందకపోతే మండలమంతా సాగు నీరందడం లేదని కొంతమంది ప్రచారం చేస్తున్నారని అది తగదని హితవు పలికారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీలు మెరుగ్గా పనిచేస్తున్నాయని.. ఇంకా మెరుగ్గా పనిచేయా ల్సిన అవసరం ఉందన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ కింద పెట్టుబడి సాయం అందించే విధంగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ రామకృష్ణ, డ్రైన్స్ డీ ఈ పోచరావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ కాజులూరు, రామచంద్రపురం, ఎర్ర పోతవరం, కోటిపల్లి అధ్యక్షులు ఎల్ కృష్ణ చైతన్య, ఎం సత్యనారాయణ రెడ్డి, ఎన్ సుబ్రహ్మణ్యేశ్వర రావు , విజయరామరాజు అధికారులు రైతులు పాల్గొన్నారు.

## మాతృత్వాన్ని చాటుకున్న విసి ప్రసన్నశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విద్యార్థులను తన పిల్లలుగా భావిస్తానని చెప్పే వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ మరోసారి మాతృత్వాన్ని చాటుకున్నారు. సోమవారం రాజమహేంద్రవరంలోని పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అనంతరం మధ్యాహ్నం విశ్వవిద్యాలయానికి తిరిగి వస్తుండగా, విశ్వవిద్యాలయం చాళుక్య ద్వారం వద్ద ఒక తల్లి తన బిడ్డను తీసుకొని మండుటెండలో నడుస్తూ విసికి కనిపించారు. వెంటనే వీసీ తన కారు ఆపి, మండుటెండలో వస్తున్న ఆ బిడ్డను తీసుకుని లాలించి తన చాంబర్ కు తీసుకువచ్చారు. సర్టిఫికెట్లు పని మీద వచ్చిన ఆ తల్లికి త్వరగా పని పూర్తి చేసి పంపించాలని సిబ్బందికి సూచించారు.

## ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా బి.మఠం లో ర్యాలీ

ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం



ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన బ్రహ్మంగారి మఠంలోని ప్రాథమిక వైద్యశాల సిబ్బంది పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో క్షయ వ్యాధి సోకినా భయపడనవసరం లేదన్నారు. ప్రస్తుతం క్షయ వ్యాధికి మందులు ఉన్నందు వలన వ్యాధిని బట్టి సక్రమంగా మూడు నెలలు గాని ఆరు నెలలు గాని వాడితే కచ్చితంగా నయమవుతుందని ఆయన అన్నారు. క్షయ వ్యాధి సోకిన వారు ముఖ్యంగా చిన్న పిల్లలకు దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. క్షయ వ్యాధి సోకిన వ్యక్తి తప్పనిసరిగా నోటికి మాస్క్ ధరించి, తదితర కొన్ని జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. వారం లేక పది రోజులు వరుసగా దగ్గు వస్తూ ఉంటే కచ్చితంగా పీహెచ్సీకి వచ్చి గళ్ళ పరీక్ష చేయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పుష్పరాజ్, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ల్యాబ్ టెక్నీషియన్ బివి. రమణ, హెల్త్ అసిస్టెంట్లు (ఫిమేల్) ఏ. జోత్స్నా, ఈ. విజయలక్ష్మి, స్టాఫ్ నర్స్ రామలక్ష్మమ్మ, సెకండ్ ఏఎన్ఎం లలితమ్మ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల బుక్‌లెట్ ఆవిష్కరణ

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు ఆవిష్కరించారు. తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం బోర్డు సమావేశం అనంతరం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, ఏప్రిల్ 6 నుండి 14వ తేదీ వరకు శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయని తెలిపారు. ఏప్రిల్ 5వ తేదీన అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు, ఇందులో భాగంగా ఏప్రిల్ 9న హనుమంత వాహనం, ఏప్రిల్ 10న గరుడవాహనం, ఏప్రిల్ 11న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఏప్రిల్ 12న రథోత్సవం, ఏప్రిల్ 14న చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీ జె. శ్యామలరావు, అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవో శ్రీ వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## అరటి రైతులకు నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకోండి

### ఎమ్మార్వో ఈశ్వరయ్యకు వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, లింగాల మండలాధ్యక్షులు

ప్రజాభూమి,పులివెందుల( లింగాల)



పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలంలో అకాల వర్షానికి వంటలు నష్టపోయిన అరటి రైతులను వెంటనే ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇన్చార్జి ధ్రువ కుమార్ రెడ్డి, లింగాల మండల అధ్యక్షులు శంకర్ రెడ్డిలు మండల రెవెన్యూ అధికారి ఈశ్వరయ్య ను కోరారు .ఈ సందర్భంగా వారు తమ దృష్టికి వచ్చిన రైతుల పంట నష్టాల గురించి ఎమ్మార్వోకు వివరించారు లింగాల మండలం చాలామంది రైతులు అరటి పంట చేతికి వచ్చాక నష్టపోయారని ఈ నష్టాన్ని ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారాన్ని వెంటనే వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా రెవిన్యూ అధికా రిని కోరారు. రెవిన్యూ అధికారులతో ఖచ్చితమైన లెక్కలను వేసి నష్టపోయిన రైతులను మాత్రమే ఆదుకోవాలని వారు కోరారు. అలాగే లింగాల మండలంలో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన భూము లలో చాలామంది ఆక్రమించుకొని గ్రావెల్ ను ఇతర ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని దీనిని కూడా అరికట్టాలని వారు కోరారు. అలాగే అక్రమ మైనింగ్ లు కూడా లింగాల మండలంలో ఎక్కువగా ఉన్నాయని ఈఅక్రమ మైనింగ్ ను వెంటనే అరికట్టాలని వారు కోరారు.

## క్షయవ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

### - ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.శేఖర్

ప్రజాభూమి, వేంపల్లె



క్షయవ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శేఖర్ అన్నారు. సోమవారం ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా స్థానిక ఆసుపత్రి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అలాగే తాళ్లపల్లి పిహెచ్సి వైద్యుడు డా. పృధ్వీ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాధి నివారణకు అవగాహన తప్పనిసరి అని, వ్యాధి లక్షణాలు కనిపిస్తే సమీప ఆసుపత్రిలో పరిక్ష చేయించు కోవాలన్నారు. నిర్ధారణ అనంతరం ఆరు నెలల పాటు ఉచిత మందులు పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డా. వైద్యనాథ్, డా. దీప, సిహెచ్ఓ వెంకటరత్నం, హెచ్ఇ షఫిఉన్నిషా, సూపర్వైజర్లు ఫకృద్దీన్, అరుణాదేవి, అంకయ్య, టిబి విభాగం సూపర్వైజర్ సుకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మాత గోవిందమాంబ ఆరాధన గురుపూజా మహోత్సవాలు

### ఆలయ పిట్ పర్సన్ శంకర్ బాలాజీ





ప్రజాభూమి: బ్రహ్మంగారిమఠం

భూత భవిషత్ వర్తమాన కాలాజ్ఞానాన్ని రచించిన జగద్గురు శ్రీ మద్విరాట్ పో తు ం ల వా ం ం వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠంలో బ్రహ్మంగారి ధర్మపత్ని శ్రీ మాత గోవిందమాంబ అమ్మవారు జీవ సమాధి నిష్టవహించిన పవిత్ర సుదినము కావున ఆరాధన మహోరీత్సవాలు ఆలయ పిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరాధన మహోత్సవం ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై ఉత్సవాలను జయప్రదం చేసారని తెలిపారు. బ్రహ్మంగారి ఆలయంలో ఆరాధన మహోత్సవ సందర్భంగా సహస్రనామార్చన శ్రీ వీరబ్రంహేంద్ర స్వాములవారి 8వ తరం వంశస్తులు శ్రీ వేంకటాద్రి స్వాముల వారు, వారి సోదరులు వీరంభట్లయ్య, మఠం ఫిట్ ఫర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామస్వామి మరియు సంఘం కమిటీ సభ్యులు, అమ్మవారి దీక్షాదారులు, భక్తులు గ్రామ ప్రజలు పాల్గొని వేడుకలు వైభవంగా నిర్వహించడం జరుగిందన్నారు.

# ప్రకృతిని ప్రేమించండి - భవిష్యత్తును కాపాడండి!

### ప్రకృతి ఒడిలో విద్యార్థులకు అనుభవాలు

### ఒంటిమిట్ట ట్రైనింగ్ ఐఎఫ్ఎస్ అధికారి శ్రీకాంత్

ప్రజాభూమి ఒండిమిట్ట:

అడవులు మానవ మనుగడకు జీవనాధారం. పచ్చదనాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత. ఈ విషయాలను ప్రాక్టికల్‌గా అర్థం చేసుకునేలా ఒంటిమిట్ట అటవీ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఒక ప్రత్యేకమైన ప్రకృతి అవగాహన శిబిరం సోమవారం నాడు "నేచర్ క్యాంప్" ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల కేంద్రంలోని శ్రీ సాయి భారతి ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రకృతిలో అనుభూతిని పొందేలా, అటవీ సంపదను కళ్లారా చూసేలా ప్రత్యేకమైన ఈ క్యాంప్ విద్యార్థులకు కొత్త ప్రపంచాన్ని పరిచయం చేసింది.

**అడవుల అర్థాన్ని తెలియజేసే అవగాహన శిబిరం :**

శిక్షణ ఐ ఎఫ్ ఎస్ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అడవుల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం జరిగింది. ప్రకృతి మనకు ఎల్లప్పుడూ ఇస్తూనే ఉంటుంది, మనం కేవలం దాన్ని సురక్షితంగా ఉంచుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలని శ్రీకాంత్ విద్యార్థులకు సూచించారు. అడవులు లేకపోతే వాతావరణ మార్పులు తీవ్రంగా ఉంటాయని, మన జీవన విధానంలో ఎదురయ్యే సమస్యలను విద్యార్థులకు వివరించారు. చెట్లు వర్షాలను ఆకర్షించే విధానం, మట్టి నిగారింపును నిల్వ ఉంచే తీరు, కార్బన్ దయాక్సైడ్‌ను తగ్గించి ఆక్సిజన్‌ను విడుదల చేసే ప్రక్రియ




గురించి వివరించారు.

**వన్యప్రాణుల అర్థం – అభయారణ్య సందర్శన**

అడవులు కేవలం చెట్లకే కాదు, ఎన్నో వన్యప్రాణులకు ఆశ్రయం. విద్యార్థులను అడవిలో పగలు తిరిగే జంతువులు, రాత్రిపూట సంచరించే వన్యప్రాణుల గురించి వివరిస్తూ, అడవి జీవవైవిధ్యాన్ని అర్థం చేసుకునేలా చేశారు. "జంతువులు కూడా మన లాగే తమ అనుభూతులను వ్యక్తం చేస్తాయి, వాటిని హింసించకుండా మనం వాటితో సహజీవనం చేయాలి" అని అధికారులు వివరించారు. సోమశిల జలాశయం – ప్రకృతి పరిరక్షణతో అనుబంధం క్యాంప్‌లో భాగంగా విద్యార్థులను సోమశిల జలాశయం వెనుక జలాల వద్దకు తీసుకెళ్లి, నీటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ జలాశయం చుట్టూ పెద్దఎత్తున అడవులు ఉన్నందున, అక్కడి వాతావరణ పరిస్థితులను వివరించారు. "నీటి సంపద కాపాడాలంటే, అడవులను పరిరక్షించాలి"అనే విషయాన్ని విద్యార్థులకు వివరించారు. వర్షపు నీరు అడవుల ద్వారా భూగర్భజలాలుగా నిల్వ అవుతుందని, చెట్లు నీటి నిల్వలను సమతుల్యం చేయడంలో ఎంత ముఖ్యమైనవి అనే విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో నాగు నాయక్, ఎఫ్ ఎస్ ఓ బ్రహ్మయ్య, నర్సరీ ఎఫ్ బి ఓ భాష, సరోజ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బరామయ్య, ఉపాధ్యాయుడు రాజా ఇతర అటవీ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆన్లైన్ బెట్టింగ్ లను అరికట్టాలి: మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



తెలుగు రాష్ట్రాలలో ఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్ అధికం కావడం జరిగింది అని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల లో ఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్ అధికం కావడం జరుగుతున్నది అని యూనివర్సిటీల్లో ఇంజనీరింగ్ కాలేజీల్లో మెడికల్ కాలేజ్ లో చదువుకుంటున్న యువత ఆన్లైన్ గేమ్స్ కు అలవాటు పడి అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకోవడం ఎక్కువ అవుతున్నాయని ఇందుకు కారణం. యువతను తప్పుదోవ పట్టించే విధంగా టీవీలలో పేపర్లలో యాడ్స్ ద్వారా కోటీశ్వరులు కావచ్చని సినిమా యాక్టర్స్ .సెలబ్రెటీస్. ప్రచారం చేయడం వల్ల తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువ కావడం జరిగిందని దీనికి కారణం ఆన్లైన్ గేమ్స్ నిర్వహిస్తున్న వారి పైన. యాడ్స్ లో నటించిన సెలబ్రిటీస్ పై కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే తెలంగాణలో సీనియర్ ఐపీఎస్ అధికారి సజ్జనార్ ఆన్లైన్ గేమ్స్ ప్రచారం చేస్తున్న సెలబ్రిటీస్ వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్లో కూడా ప్రభుత్వం .పోలీస్ అధికారులు. కఠిన చర్యలు తీసుకొని ఆన్లైన్ గేములు జరగకుండా అమాయక యువత చనిపోకుండా కాపాడాలని. మారక ద్రవ్యాలు. డ్రగ్స్ . మట్కా. కన్నా ప్రమాదకరమని. ఆయన అన్నారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా నిత్యవసర సరుకులు పంపిణీ మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణ పరిధిలోని జెండా మానమాన్ వీధిలో సుమారు 70 పేద కుటుంబాలకు రంజాన్ తోఫా ను మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగాజిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ పేద ముస్లిం కుటుంబాలు పండుగ రోజు సంతోషంగా జరుపుకోవాలని తమ వంతు సహాయంగా ప్రతి సంవత్సరం సుమారు వెయ్యి రూపాయల నిత్యవసరాల కిట్టు అందిస్తున్నారని, పేద ప్రజలకు నిత్యవసర వస్తువులు పంచే కార్యక్రమానికి వచ్చిన వరప్రసాద్ కి దుశ్యాలువతో సత్కరించి ఉప పండితులు మౌలానా అబ్దుల్ రెహమాన్ తో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన నిత్యవసర సరుకులు అందుకున్న పేద ప్రజలు సంతోషంగా మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ ని దేవుడు చల్లగా చూడాలని దీవెనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ నూర్‌బాషా సంఘం ఓ. రసూల్ పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి , మున్సిపల్ వైస్ ఛైర్మన్ హాఫిజ్ ,కౌన్సిలర్ ఖాదర్, ముత్తవళీ షబ్బీర్, ప్రతాప్,అన్సర్ హామ్మద్ ముస్లిం సోదరులు, వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మత సామ్రాష్యానికి ప్రతిక ఇఫ్తార్ విందు: బద్వేల్ వైయస్ఆర్ సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:





పోరుమామిళ్ల పట్టణంలోని రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు 4 మసీదులలో బద్వేల్ నియోజకవర్గం వైసీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.. ఆయన మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామ్రాస్యానికి ప్రతిక అని ఆయన అన్నారు.. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనసులంతా సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని ఆయన కాంక్షించారు.. అనంతరం సామూహిక నమాజ్ అనంత సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింప చేశారు.. ఈ కార్యక్రమంలో వైయస్ సర్పంచ్ రాళ్లపల్లి రవి, అల్లా, హబీబ్, దేశాయ్ చరణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నెలటూరి జయ రామిరెడ్డి, హుస్సేన్ రెడ్డి, వైసీపీ నాయకులు, కార్య కర్తలు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సతీష్ రెడ్డిని విమర్శించే నైతిక విలువలు రాంగోపాల్ రెడ్డి కి లేవు

**రాంగోపాల్ రెడ్డి ది బ్లాక్ మెయిల్ చరిత్ర**

ప్రజాభూమి, పులివెందుల



సతీష్ రెడ్డిని విమర్శించే నైతిక విలువలు రాంగోపా ల్ రెడ్డి కి లేవని, సతీష్ కూమర్ రెడ్డి మీద లేని పోని ఆరోపణలు చేసే అర్హత కూడా రాంగోపాల్ రెడ్డికి లేదు అని వైకాపా నాయకుడు నంద్యాల హేమాద్రి రెడ్డి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అదికారులను బ్లాక్ మైల్ చేస్తూ పులివెందుల పట్టణములో భూ కబ్జాలు ఎన్నో చేశాడు అని అని, సతీష్ రెడ్డి 1999 నుంచి 2019 వరకు ఏ రోజు కూడా తెలుగు దేశం టికెట్ కావాల ని కోరలేదు అన్నారు. తెలుగు దేశం పార్టీ అధిష్టానం గుర్తించి ఇవ్వడం జరిగింది అన్నారు. 2016 లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా వున్నపుడు ముఖ్యమంత్రి, ఆయన కుమరుడు లోకేశ్ ఫోటో ని లెటర్ హెడ్ పై పెట్టి అప్పటి ఇరిగేషన్ ఈ ఈ ని బ్లాక్ మైల్ చేసినది వాస్తవము కాదా అని రాంగోపాల్ రెడ్డి ని ప్రశ్నించారు. 2002 నుండి 2003 సంవత్సరములో దొంగ ఆర్వో పుట్టించి దొంగ బియ్యం ఎత్తింది వాస్తవము కదా అని, అప్పుడు సింహాద్రి పురం దాటిన తర్వాత మార్కెట్ కమిటీ చెక్ పోస్ట్ అధికారాలు దొంగ బియ్యం పట్టు కుంటే ఎవ్వరి కాళ్లు పట్టుకొని లారీలు విడిపించు కుంది రాంగోపాల్ రెడ్డికి గుర్తు లేవా అని ప్రశ్నల వర్షం కురిపించారు. 2009 వ సంవత్సరములో ఎన్నికల ముందు ఒక వ్యక్తి తెలుగు దేశం పార్టీలో చెరుతుంటే కొత్త బిచ్చగాడు వచ్చినాడు అని టిడిపి కార్యాల యములో చేరిన వ్యక్తి సమక్షములో మీరు మాట్లాడినది వాస్తవము కదా, మాకు అంటే గతి లేక తెలుగు దేశంలో వున్న కమ్మోని పార్టీలో ఎవరైనా వుంటారా అని కార్యకర్తల దగ్గర అన్నది వాస్తవము కదా అని ఆయన అన్నారు. రాంగోపాల్ రెడ్డి వి ఏ ఆస్తులు పోలేదని, ఉన్న ఆస్తులతో పాటు భూ కబ్జా చేసిన ఎన్నో ఆస్తులను ఆక్రమిం చుకున్నారన్నారు. 2004 వ సంవత్సరములో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పులి వెందులకు ఎన్నో అభివృద్ధి పనులు చేశార న్నారు. వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పించిన మహనీయుడు అన్నారు. దాని వల్ల తెలుగు దేశం పార్టీ అభ్యర్థికి ఓటు బ్యాంక్ తగ్గిందన్నారు . సతీష్ రెడ్డి కుటుంబచరిత్ర తెలుసుకొని మాట్లాడు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పులివెందుల మెడికల్ కళాశాలను అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంబిస్తే చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత మెడికల్ కళాశాలను రద్దు చెయ్యడము జరిగింది అన్నారు. రాంగోపాల్ రెడ్డికి సిగ్గు లేక మెడికల్ కళాశాలదగ్గర బస్ షెల్టర్ ప్రారంభించాడన్నారు. సతీష్ రెడ్డి గురించి విమర్శ లు చేసేముందు నీ బ్రతుకు తెలుసు కొని మాట్లాడి తే బాగుటుంది అని ధ్వజమెత్తారు. నిన్నటి ఎన్నిక లలో జగన్మోహన్ రెడ్డి కి మెజారిటీ తగ్గింది అని నీవు మాట్లాడావు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు ఏ విదంగా జరిగింది అందరికి తెల్సిందే అన్నారు. అందులో బాగంగా జగన్మోహన్ రెడ్డి కి మెజారిటీ తగ్గింది అన్నారు. మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు.



## ఉచిత ఆరోగ్య శిబిరానికి మంచి స్పందన

ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం జరిగిన మహిళల ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతమైనట్లు కార్యక్రమం నిర్వాహకులు ల్యాబ్ రామ్మోహన్ రెడ్డి, తుపాకుల శ్రీనివాసులు తెలియజేశారు. సుమారు 600 మంది మహిళలు అన్ని రకాల జబ్బులకు ముఖ్యంగా గర్భాశయం పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్ని రకాల పరీక్షల రిపోర్టులను వారి వాట్సాప్ నంబర్లకు వస్తాయని తెలియజేయడం జరిగింది బైరెడ్డి సూర్యనారాయణ రెడ్డి సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో కొండా ప్రతీక్ స్పాన్సర్ గా ఉచిత పరీక్షలు ఉచిత మందులు ఉచిత వైద్య సలహాలు నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు డాక్టర్ల బృందం తో పాటు శ్రీ దుర్గా వాణి మహిళా సేవా సమితి సభ్యులు సత్యసాయి సేవా సమితి సభ్యులు ఏకల అభియాన్ సమితి సభ్యులు పాల్గొనడం జరిగింది.

## పరీక్షా కేంద్రాలను సందర్శించి బందోబస్త్ ఏర్పాట్లను తనిఖీ చేసిన ఎస్ఐ రాజమోహన్ రావు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరుగేలా భద్రతా ఏర్పాట్లను ఎస్ఐ రాజమోహన్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికంగా ఉన్న పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి భద్రతా చర్యలను పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు,. పరీక్షల.నిర్వహణ.అధికారులకుఅవసరమైనసూచనలుఅందించారు. నిబంధనలను ఉల్లంఘించే చర్యలకు ఉపక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ & జర్నలిస్ట్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా ఉబ్బా అశోక్

### ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ డి ఆర్ యు సి సి మెంబర్ ఎమ్.ఎన్ రెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఆంధ్రప్రదేశ్ ఎడిటర్& జర్నలిస్ట్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా షణ్ముఖ వెలుగు స్టాఫ్ వీడియో గ్రాఫర్ ఉబ్బా అశోక్ ఎన్నికైన సందర్భంగా సోమవారం న పొదిలి పట్టణం లోని షణ్ముఖ వెలుగు కార్యాలయం నందు దినపత్రిక యాజమాన్యం,రిపోర్టర్స్ ఆధ్వర్యంలో ఉబ్బా అశోక్ చేత కేక్ కట్ చేపించి దృశ్యాలువలతో ఘనంగాసన్మానించడంజరిగింది.ఈ సందర్భంగా షణ్ముఖ వెలుగు ఎడిటర్ రాధాకృష్ణ,మాజీ డి ఆర్ యు సిసి మెంబర్ ఎమ్. ఎన్ రెడ్డి మాట్లాడుతూ ఉబ్బా అశోక్ జర్నలిస్టుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేయాలని తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అశోక్ పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో షణ్ముఖ వెలుగు ఎడిటర్ ఓబులశెట్టి రాధాకృష్ణ, మాజీ డిఆర్యుసిసి మెంబర్ ఎమ్.ఎన్రెడ్డి,గోపినాథ్,షేక్.అన్వర్ హుస్సేన్ పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నటిడిపి నాయకులనుపరామర్శించిన పులివర్తి నాని..!





ప్రజాభూమి,చంద్రగిరి:

నియోజకవర్గం పరిధిలోని పాకాల పంచాయతీలోని టిడిపి నాయకులు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని మండల నాయకులతో కలిసి వెంకటాద్రి బాబు, మోహన్ లను వారి ఇండ్లకు వెళ్లి పరమర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులనువారి ఆరోగ్య పరిస్థితిగురించితెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత బెట్టింగ్ యాప్ ల భారిన పడి భవిష్యత్తు పాడుచేసుకోవద్దు పట్టణ ఎస్ఐ సైదుబాబు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం.ఇటీవల కాలంలో యువత ఆన్లైన్ జూదానికి అలవాటు పడి, బెట్టింగ్ యాప్ లను ఉపయోగించి లక్షల రూపాయలు. పోగోట్టు.కుంటున్నారని, ఇంట్లో వాళ్ళకు తెలియకుండా క్రెడిట్ కార్డులు, ఆన్లైన్ చీటీల ద్వార అప్పు చేసి వాటిని తీర్చలేక ఆత్మ హత్యలు చేసుకుంటున్నానారని.తల్లి దండ్రులు కూడా వారి పిల్లలపై శ్రద్ధ వహించి ఇలాంటి వాటి బారిన పడకుండా చూసుకోవాలని తెలియజేజరు.ఐపీఎల్ నేపథ్యంలోబెట్టింగ్లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్ఐ సైదుబాబు హెచ్చరించారు. పట్టణ పరిధిలో బెట్టింగ్ లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆన్లైన్ బెట్టింగ్లు, గుంపులు, గుంపులుగా కూర్చొని సెల్ చూస్తూ బెట్టింగ్లు నిర్వహించినా చట్టపరమైన చర్యలుతప్పవని.హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడ డమే కాకుండ,డబ్బులుపోగొట్టుకుని దిక్కుతోచని పరిస్థితుల్లో ఆత్మహత్యలకుపాల్పడుతున్నారన్నారు. చుట్టుప క్కల ఇళ్లలో గానీ, షాపుల్లో గానీ క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచార ఇవ్వాలని కోరారు

## మొగరాల-రమణయ్యగారిపల్లి సిసి రోడ్డు పనులను పరిశీలించినఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి , చంద్రగిరి:



తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం లోని మొగరాల-రమణయ్యగారిపల్లి సిసి రోడ్డు పనులను సోమవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,అధికారులు,స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.మొగరాల-రమణయ్యగారిపల్లి రోడ్డుకు కూటమి ప్రభుత్వం ఏర్పడి తర్వాత చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో మహర్దశ ఏర్పడింది.7 కిలో మీటర్ల సి.సి రోడ్డును 4 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు.చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోషణ బి-పడాయి అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణ

ప్రజా భూమి ముద్దనూరు



మండల పరిధిలోని యామవరం గ్రామంలో అంగన్వాడి కార్యకర్తలకు పోషణ బి-పడాయి బి, పథకంపై సోమవారం నుండి మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. గ్రామంలోని జిల్లా పరిషత్తు పాఠశాలలో ఆవరణంలో ఐ.సి.డి.ఎస్, సి.డి.పి.ఓ, ముంతాజ్ బేగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం పిల్లలకు ఆరేళ్ల వయసులోనే 85% మెదడు అభివృద్ధిని సాధిస్తుంది అని అన్నారని అన్నారు.ఆ సమయంలో సరైన పోషణ విద్యను అందించడం ఎంతో అవసరం ఇందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోషన్ బి పడాయి బి కార్యక్రమాన్ని తీసుకొచ్చిందన్నారు అంగన్వాడి కేంద్రాలకు వస్తున్న బాల బాలికలకు విద్య ఆరోగ్యం పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చెన్నకేశవ స్వామి దేవస్థానంలో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు చేయాలి

### సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం భారతీయ జనతా పార్టీ,అసెంబ్లీ నాయకుల ఆధ్వర్యంలో ఈరోజు సబ్ కలెక్టర్ కి ,ఒక వినతి పత్రం, అందజేయడం జరిగింది..ఆపత్రంలోకనపరిచిన ,విషయాలు ఈరోజు మన అందరికీ తెలుసు.జరుగుతున్న.పరిణామాలు, కాలము మారుతూ, వస్తుంది, ఈ రోజు యువతకు మన మార్కాపురంలో, ఉన్న చెన్నకేశవ స్వామి.దేవస్థానం. ఎవరు కట్టించారు అనే విషయం.గురించి, కొంత మందికి .తెలియక పోవచ్చు ,కానీఈవిషయాలు,.కనుమరుగయ్యే లోపల, అందరికీ తెలియ చెప్పాల్సిన విషయాలు, చాలా విషయాలు ఉన్నవి, అందులో భాగంగా ఈరోజు చెన్నకేశవ స్వామి,దేవాలయం.శ్రీకృష్ణదేవరాయలు కట్టించడం జరిగింది. శ్రీకృష్ణదేవ రాయలు .దక్షిణభారత. దేశంలో, ఎన్నోగుళ్ళు ,గోపురాలు, అలాగే ఆనకట్టలు, నిర్మించటం చెరువులు త్రవ్వించటం, మనిషి, జాతికి మనుగడకు ఒక పేరు తెచ్చిన, వ్యక్తి,శ్రీ కృష్ణ దేవరాయలు కానీఈరోజు చూస్తున్నాము, మార్కాపురం, .శ్రీ,చెన్నకేశవ స్వామి దేవస్థానం ఎవరు కట్టించారు, అని ఎవరికి. తెలియదు. అందుకుగాను, భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ నాయకుల, విన్నపం చెన్నకేశవ స్వామి దేవస్థానం ప్రాంగణంలో, శ్రీకృష్ణదేవ రాయలుకి ఒకస్థూపం ,తయారు చేయాలి అని సబ్ కలెక్టర్ కు జాతీయ కౌన్సిలర్ సభ్యులు శాసనాల సరోజిని ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు పీవీ కృష్ణారావు అలాగే సీనియర్ నాయకులు, మొ ద్రిబోయిన చిన్నయ్య సీనియర్ నాయకు రాలు మద్దెల లక్ష్మి దేవి టౌన్ అధ్యక్షులు ఆంజనేయులు కడియం రామయ్య సతీష్ గూరుమూర్తి కామేశ్వరరావు బైసాని నాగేశ్వరరావు సీనియర్ నాయకులు రామ్నాథ్ నాయకులు పాల్గొనడం జరిగింది

## దక్షిణాదిలో బీజేపీ ఎదుగుదల చూసి ఓర్వలేకే లోక్‌సభ సీట్లు తగ్గుతాయంటూ డ్రామా

### బిజెపి రాష్ట్ర నేత డాక్టర్ ఏలూరి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తమిళనాడు రాజధాని చెన్నై వేదికగా డీలిమిటేషన్ పై సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంపై బీజేపీ నేతలు మండిపడుతున్నారు.. ఈ సమావేశంపై బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి స్పందించారు.. లోక్ సభ నియోజక వర్గాల పునర్విభజనకు సంబంధించి విధి విధానాలు ఖరారు కాలేదు పార్లమెంటులో డ్రాఫ్ట్ బిల్లు తయారు కాలేదు.. ఈలోపే దక్షిణాది రాష్ట్రాల రాజకీయ పార్టీల నాయకులు కొందరు తమ ఉనికి కోసం.పడరానిపాట్లుపడుతున్నారని ఎద్దేవా చేశారు. దక్షిణాదిలో బీజేపీ ఎదుగుదల చూసి ఓర్వలేకే ఇలాంటి అబద్ధపు ప్రచారాలతో ప్రజల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం చేపట్టబోయే నియోజకవర్గాల పునర్విభజన వల్ల.. దక్షిణాది రాష్ట్రాల్లో ఒక్క లోక్‌సభ సీటు కూడా తగ్గదని ఇప్పటికే హోంమంత్రి అమిత్ షా చెప్పిన మాటను ఆయన ఉటంకించారు. జనాభా దామాషా ప్రకారం ప్రతి ఇరైవై ఏళ్లకోసారి లోక్ సభ సీట్ల పునర్విభజన జరుగుతుందన్న ఏలూరి.. సీట్లు పెరిగేదే కానీ తగ్గే అవకాశమే ఉండదన్నారు. మరోవైపు నిధుల కేటాయింపులో తమిళనాడుకు అన్యాయం జరిగిందని ఆ రాష్ట్ర సీఎం స్టాలిన్ చేస్తున్న ఆరోపిణలను ఖండించారు.. తమిళనాడుకు మోదీ ప్రభుత్వం రూ.5,08,337 కోట్లను ఇచ్చిందని గుర్తుచేశారు. దక్షిణాదిలో స్థానిక బాషా, మరియు లోక్ సభ సీట్ల గురించి అనవసర వివాదాన్ని రేకెత్తుతున్నారని లేని వివాదాన్ని సృష్టించి ప్రజల్లో భయాన్ని పెంచుతున్నారని తప్పుబట్టారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు స్టాలిన్ మాయలో పడవద్దని విజ్ఞప్తి చేశారు. బీజేపీ చేసే ప్రతి పని వెనుక ఒక పరమార్ధం ఉంటుందన్న ఏలూరి. బీజేపీ విధానం దేశం కోసం.. ధర్మం కోసమే అని చెప్పారు.

## దురుగాలులు, వడగండ్ల వర్షంతో నష్టపోయిన ప్రతి ఒక రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది

### ఇన్పుట్ సబ్సిడీ ఎక్కువ వచ్చేలా చూస్తాం అరటి, తమలపాకు పంటలను పరిశీలించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)





లింగాల మండలం పార్నపల్లి, తాతిరెడ్డి పల్లె గ్రామాల్లో శనివారం రాత్రి కురిసిన భారీ ఈదురు గాలులకు,వడగండ్ల వర్షానికి నష్టపోయిన అరటి పంట, తమలపాకుల పంటలను సోమవారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు తో చరవాణిలో మాట్లాడి రైతుల సమస్యలను ఆయనకు వివరించారు.వ్యవసాయ శాఖ మంత్రివర్యులు అచ్చెంనాయు డు నాయుడుతో రైతులను స్వయంగా మాట్లాడిం చారు.నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఆదుకుంటా మని మంత్రి చరవాణిలో రైతులకు హామీ ఇచ్చారు .అనంతరం భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు రెండు మూడు రోజుల్లో పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాల కు అరటి పంట నేల కూలడం తో రైతులకు లక్షలాది రూపా యలు నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు.రైతుల నష్టం పూడ్చలేనిదని ఇన్పుట్స్ సబ్సిడీ ఎక్కువ వచ్చేలా చేస్తామని ఆయన అన్నారు. రైతులం దరూ ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు వచ్చిన పుడు ధైర్యం గా ఉండాలని అన్నారు. ప్రతి రైతు కు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో చెన్నయ్య, లింగాల మండల స్పెషల్ ఆఫీసర్ , అగ్రి కల్చర్, ఆర్టికల్చర్ ఆఫీసర్లు, తెలుగుదేశం పార్టీ కడప పార్ల మెంట్ కార్యదర్శి బొజ్జమైసూరారెడ్డి, వెంకటే శ్వర్ రెడ్డి, రమణారెడ్డి,మహేశ్వర్ రెడ్డి, గంగిరెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడవద్దు..అండగా కూటమి ప్రభుత్వం

### జగన్ ది పరామర్శ యాత్ర నా.. జైత్రయాత్ర నా అచ్చెంనాయుడు దృష్టికి రైతుల సమస్యలు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల



భారీ ఈదురు గాలులకు,వడగండ్ల వానకు అరటి, ఆకు తోటలు నేల కొరగడం బాధాకరమని, రైతులు అధైర్య పడవద్దని అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి రైతులకు భరోసానిచ్చారు. సోమ వారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఈదురు గాలులకు వడగండ్ల వానకు దాదాపు 4వేల ఎకరాలు అరటి చెట్లు నేలకొరిగాయన్నారు. నష్టం జరిగిన పది గంటలలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి,జిల్లా యంత్రాంగం నష్టపరిహారం అంచనావేసి ప్రభుత్వానికి అందించి రైతులకు నష్టపరిహారం అందజేయడం జరుగుతుం దన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి తల పనిచేయడం లేదని, ఇప్పుడు నష్టం జరిగి రైతులు బాధపడుతూ ఉంటే వారి వద్దకు వెళ్లి రాబోయే మన ప్రభుత్వంలో నష్టపరి హారం అందజేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ ది పరామర్శ యాత్ర కాదని జైత్రయాత్రలా ఉందన్నారు. వైకాపా ప్రభుత్వంలో పులివెందులలో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్ ను అసంపూర్తిగా ఉండగానే ప్రారంభోత్సవం చేశారు ఇంకా 10 కోట్ల బిల్లు చెల్లించలే దని ఆయన గుర్తు చేశారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2019లో మూడువేలకోట్ల ధర స్థిరీకరణ చేస్తానని రైతులను నిలువునా ముంచారన్నారు. జగన్ ప్రభుత్వంలో నష్టపోయిన అరటి రైతులకు హెక్టారుకు 25, 000 నష్టపరిహారం అందించే వారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు 35 వేల రూపాయలు నష్టపరిహారం అందిస్తున్నారని, నష్టపరిహారాన్ని మరింత పెంచేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అలాగే రైతులకు సబ్సిడీతో డ్రిప్పు పరికరాలు అందించకుండా జగన్ కాలయాపన చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చంద్రబాబు నాయుడు సబ్సిడీ తో రైతులకు డ్రిప్పు పరికరాలు అందజేస్తున్నారన్నా రు. రైతులను నిండా మోసం చేసిన ఘనత మాజీ మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నా రు. చివరకు అరటి ధరను తక్కువగా నిర్ణయించి, ఎక్కువ ధర పెంచకుండా వైఎస్ కుటుంబం అడ్డుప డుతూ వస్తుందని పులివెందులలో ప్రచారం కూడా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ రైతును నష్టపోనికుండా అండగా ఉంటామన్నారు. ఈదురుగాలులతో నష్టపోయిన రైతులతో వ్యవసాయ మంత్రి అచ్చెం నాయుడు చరవాణి లో మాట్లాడి న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారన్నా రు. అరటి రైతులకు నష్టపరిహారం తో పాటు ఉచితంగా అరటి మొక్కలు ప్రభుత్వం అందజేస్తుం దన్నారు. రైతాంగాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకు నేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ప్రతి రైతు మానసికంగా ధైర్యం కోల్పోకుండా,ఆత్మహత్యలకు పాల్పడకుండా ఉండాలన్నారు. ప్రతి రైతుకు ప్రభు త్వం అండగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు రమణారెడ్డి, మైసూర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి ,గంగిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై లేక కొట్టుమిట్టాడుతున్న సిద్ధవటం మండల ప్రజలు

ప్రజాభూమి ఒంటిమిట్ట:




సిద్ధవటం మండలానికి ఒక చరిత్ర ఉంది అలాగే పేరు మోసిన నాయకులు ఉన్నారు.జిల్లా కేంద్రం కూత వేటు దూరంలో ఉంది. రాష్ట్రంలోని అగ్ర నాయకులందరూ కడప జిల్లా పర్యటనకు వస్తే ఇక్కడికి రావాల్సిందే మరి ఇన్ని ప్రత్యేకతలు ఉన్న పాలన మాత్రం గాలికి వదిలేసి ఇంచార్జి పాలనలో మండలాన్ని నెట్టేశారు.మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై చిరంజీవి గత ఏడాది డిసెంబర్ 3వ తేదీన ఉన్నతాధికారుల ఆదేశాలతో అన్నమయ్య జిల్లా సైబర్ క్రైమ్ శాఖకు బదిలీపై వెళ్లారు. నాటి నుండి నేటి వరకు పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ ఎస్ఐగా ఒంటిమిట్ట ఎస్సై శివప్రసాద్ కొనసాగుతున్నారు.బదిలీపై వెళ్లిన ఎస్సై చిరంజీవి నాలుగు మాసాలు కాస్తున్న కొత్త ఎస్సైని నియమించకుండా ఇన్చార్జి పాలనలో సిద్ధవటం పోలీస్ స్టేషన్ కొనసాగుతుంది.అసాంఘిక కార్యక్రమాలు చోరీల నివారణ ట్రాఫిక్ నియంత్రణ కొన్ని సంఘటనలో బందోబస్తు కార్యక్రమంలో ఎస్ఐ లేక ఇబ్బందికరంగా మారింది. మాధవరం -1 గ్రామానికి సమీపన ఒక ప్రైవేటు వైద్యుడు ఇంట్లో పట్టపగలే ఫిబ్రవరి19 తేదీ బుధవారం ఇంటి తాళాలు పగలగొట్టి 35 తులాల బంగారు, 2 లక్షల నగదు గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డ ఇంతవరకు దుండగులు ఆచూకీ దొరకలేదు.ఒంటిమిట్ట శ్రీ కోదండరామయ్య బ్రహ్మోత్సవాలు దృష్టిలో పెట్టుకొని మండల ఎస్సైని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.మండల ఎస్సై పై ఒంటిమిట్ట సీఐ బాబుని వివరణ కోరగా సిద్ధవటం మండల ఎస్సై పై ఎటువంటి సమాచారం లేదని ప్రస్తుతానికి ఉన్నతాధికారులు ఆదేశాలతో ఒంటిమిట్ట ఎస్సై ఇన్చార్జిగా కొనసాగుతున్నారని సిఐ తెలిపారు.

## పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

### నేలకొరిగిన అరటి పంటలను పరిశీలించిన మంత్రి సవితమ్మ

ప్రజాభూమి, పులివెందుల (లింగాల)



అకాల వర్షానికి దెబ్బతిని పంటలు నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి, కడప జిల్లా ఇన్చార్జ్ సవిత మ్మ రైతులకు భరోసా కల్పించారు సోమవారం లింగాల మండలం తాతిరెడ్డి పల్లె, రామట్లపల్లె, కోమన్నూతల గ్రామాలలో ఈదురుగాలులకు నేలకొరిగిన అరటి పంటలను ఇంచార్జ్ మంత్రి సవితమ్మ, లింగాల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సంజీవరెడ్డి,అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టం గురించి అధికారులతో చర్చించారురైతులను అన్ని విధాల ఆదుకుంటాం పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందజేస్తామని, అధికారుల నివేదిక ప్రకారం పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామన్నారు. రైతులు అధైర్య పడవద్దని అన్ని విధాల న్యాయం చేస్తామని వారికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో లింగాల మండల రైతులు, టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677